RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :256 శనివారం , జనవరి 10, 2026, పేజీలు -20 వెల :5/-

# గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ



**2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ**
**క్యూర్-ప్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్**
**గ్లోబల్ ఫ్యూచర్ సిటిగా హైదరాబాద్**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్ , ప్యూర్ , రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటి -మిగతా2లో

## వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

**ఉమ్మడి రాష్ట్రంలోప్రాజెక్టులకు అడ్డంపడకండి**
**జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం**
**మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం**
**ఎపి సిఎం చంద్రబాబుకు తెలంగాణ సిఎం రేవంత్ సూచన**
**కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం**
**రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం**

2

# కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం



**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను దీవించినట్లే.. పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. పంచాయితీలు, పురపాలికలు బలపడాలంటే అధికార పార్టీ అభ్యర్థులు ఉండాలన్నారు. ఇల్లందు పట్టణంలో నూతన రహదారులు, కాలువల నిర్మాణాలకు శుక్రవారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. 2

# గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

**అదే తన జీవిత లక్ష్యం అన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ పథకాలకు శ్రీకారం**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో మూలకిపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారం భోత్సవం చేశామని తెలిపారు. శుక్రవారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు. 2

# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

**ఇడి చర్యలపై మమతా నిరసన ప్రదర్శన**
**మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బిజెపి**
**విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఇడి పిటిషన్**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ , దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి -మిగతా2లో



## డిజిపి శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**నియాకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక మిగతా2లో

## కెసిఆర్ కుటుంబానికి విదేశాల్లో భారీ పెట్టుబడులు

**దాదాపు 30 వేల ఎకరాల భూములు దోచుకున్న ఘనులు**
**పీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన ఆరోపణలు**




తెలంగాణ పత్రిక ప్రతినిధి : కేసీఆర్ కుటుంబం అమెరికాలో రూ.40 వేల కోట్లు, దుబాయ్‌లో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని పీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 30 వేల ఎకరాల భూములు దోచుకున్నారని ఆరోపించారు. కేటీఆర్‌కు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.ఇవన్నీ అబద్దాలని తన కొడుకుపై ప్రమాణం చేయగలరా అని గజ్జెల కాంతం నిలదీశారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీగజ్జెల కాంతం సంచలన ఆరోపణలు చేశారు.శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. -మిగతా2లో

## టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

**ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా**
**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు**

2



## మహిళలు, చిన్నారుల భద్రత కోసం చర్యలు

**దాడులతో పలువురు బాలలకు విముక్తి**
**సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి :మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం పలు విస్తృత చర్యలు చేపట్టామని డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కేసులు నమోదు చేసి 215 మంది పిల్లలను, -మిగతా2లో



# సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

**సైబర్ మిత్ర పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు**
**బాధితులు 1930కు ఫోన్ చేయాలన్న కమిషనర్ సజ్జన్నార్**



తెలంగాణ పత్రిక ప్రతినిధి : సైబర్ నేరాల బాధితులకు హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడు అండగా ఉంటారని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయంలో సైబర్ మిత్ర పేరుతో రూపొందించిన ప్రత్యేక విభాగాన్ని సజ్జనార్ ప్రారంభించారు. అనంతరం సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లకు చిక్కిన బాధితులకు ఈ సెల్ ఎంతో సహాయంగా -మిగతా2లో

## హిమాచల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లోయలో పడ్డ ప్రైవేట్ బస్సు..8మంది దుర్మరణం**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : హిమాచల్ ప్రదేశ్ లోని సిర్మౌర్ జిల్లాలో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సు లోయలో పడి 8 మంది ప్రయాణికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.కుప్పి నుంచి 2



## మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**● డిసిఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ముగ్గురు మృతి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్ తరలిస్తున్న డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా..మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. -మిగతా2లో

## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

**-మొదటిపేజీ తరువాయి:** పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గంలోని నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటించి, జీవో 76కు సంబంధించిన క్రమబద్ధీకరణ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**-మొదటిపేజీ తరువాయి:** సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది.రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జఖాఅ) పక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్‌సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

## హిమాచల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**-మొదటిపేజీ తరువాయి:** కుప్వి నుంచి సిమ్లాకు బస్సు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 30 నుంచి 35 మంది ప్రయాణిస్తున్నట్టు తెలుస్తోంది. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం హరిపుర్ధార్ ఏరియాలోని ఇరుకైన రహదారిపై వెళ్తుండగా బస్సు అదుపుతప్పి లోయలో పడింది. సహాయక కార్యక్రమాలు చేపట్టినట్టు సిర్మూర్ ఎస్పీ నిశ్చింత్ సింగ్ నెగి తెలిపారు. తొలుత ప్రమాద స్థలికి చేరుకున్న స్థానికులు అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకోకముందే సహాయక చర్యలు చేపట్టారు. పలువురు క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. మరికొందరికి సీరియస్‌గా ఉండటంతో హెయర్ మెడికల్ సెంటర్లకు తరలిస్తున్నట్టు నిశ్చింత్ సింగ్ చెప్పారు. ఃూగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖేందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందించాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్టు చెప్పారు.

## టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

**-మొదటిపేజీ తరువాయి:** కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 'రాజాసాబ్' టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు.

## మహిళలు, చిన్నారుల భద్రత కోసం చర్యలు

**-మొదటిపేజీ తరువాయి:** మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం పలు విస్తృత చర్యలు చేపట్టామని డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కేసులు నమోదు చేసి 215 మంది పిల్లలను, అంటే 200 మంది బాలురను మరియు 15 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు . సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 127 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 59 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 63 ఖ।బిబా కేసులు నమోదు కాగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా, మహిళల నుండి అందిన 17 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలును పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 31 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు. సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 6,615 మందికి అవగాహన కల్పించామన్నారు. అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, నేరాల నివారణ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.

## నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

-డ్రగ్స్ కేసును కొట్టేసిన తెలంగాణా న్యాయస్థానం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** టాలీవుడ్ యంగ్ హీరో నవదీప్‌నకు హైకోర్టులో భారీ ఉపశమనం కలిగింది. అతడిపై నమోదైన డ్రగ్స్ కేసును తెలంగాణా న్యాయస్థానం కొట్టివేసింది. నవదీప్ వద్ద డ్రగ్స్ ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదనే ఆయన తరఫు న్యాయవాది వెంకట సిద్దార్థ్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ కేసును కొట్టివేస్తున్నట్టు పేర్కొంది. దీంతో ఈ యంగ్ హీరోకు పూర్తిస్థాయిలో ఉపశమనం లభించినట్లైంది. కొద్ది నెలల క్రితం.. హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ పేరు వినిపించడంతో ఆయన డ్రగ్స్ తీసుకున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగా.. గుడిమల్కాపూర్‌లో నమోదైన కేసులో ఎఫ్ఐఆర్‌లో అతడి పేరు నమోదైంది. ఈ ఆరోపణలపై నవదీప్ ఘాటుగా స్పందించారు. తనకు, డ్రగ్స్‌కు ఎలాంటి సంబంధం లేదని అతను వాపోయాడు. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేయొద్దంటూ అతను గతంలో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పిటిషన్ను విచారించిన న్యాయస్థానం.. అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఈ కేసుపై మరోసారి విచారణ చేపట్టింది న్యాయస్థానం. నవదీప్ పేరును కేవలం ఎఫ్ఐఆర్‌లోనే చేర్చారని.. అతను డ్రగ్స్ తీసుకున్నట్టు ఆధారాలేవీ లేవని స్పష్టం కావడంతో ఈ కేసును కొట్టివేసింది.

## గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

**-మొదటిపేజీ తరువాయి:** గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే అని సీఎం అన్నారు. రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్యపూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## వివాదాలు కాదు..పరిష్కారాలు ముఖ్యం

**-మొదటిపేజీ తరువాయి:** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

**-మొదటిపేజీ తరువాయి:** ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం నాడు ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

## గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

**-మొదటిపేజీ తరువాయి:** 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంపు హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలుగా కోకో, జాజి, వక్క, మిరియం, సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయని తెలిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ రంగంలో అగ్ర భాగాన ఉండాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు తమ ప్రభుత్వం పట్టుదలగా ఉందని పేర్కొన్నారు. సన్నకారు రైతులకు మేలు చేయాలని వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. సంక్రాంతి పండుగ రోజు నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి 470 బిలియన్ డాలర్స్ వ్యవసాయ రంగం వాటా ఉండేలా తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఉందని వెల్లడించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఉత్తమ కళాశాలగా నిలవాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతులకు మహర్దశ వచ్చిందని తెలిపారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## కెసిఆర్ కుటుంబానికి విదేశాల్లో భారీ పెట్టుబడులు

**-మొదటిపేజీ తరువాయి:** దుబాయ్‌లో తన బినామీని చంపితే ఆధారాలు పోతాయని కేటీఆర్ భ్రమపడ్డారని గజ్జెల కాంతం ఆరోపించారు. నాలుగు రాష్ట్రాల్లో కేటీఆర్ మకాం వేసేవారని తెలిపారు. 2022 జనవరి 24న ఒక హీరోయిన్‌కు కేటీఆర్ రూ.100 కోట్లు ఇచ్చారని.. ఒక కాంట్రాక్టర్, జ్యువెలరీ షాప్ యజమాని అకౌంట్ నుంచి ఆ మొత్తాన్ని ట్రాన్స్‌ఫర్ చేయించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముంబైలోని తాజ్ కృష్ణా హోటల్ 328వ గదికి ఒక హీరోయిన్‌ను పిలిపించి, రూ.35 కోట్ల 75 లక్షలతో విల్లా కొనిచ్చారని, ఆడి కారు కూడా బహుమతిగా ఇచ్చారని ఆరోపించారు. 2022 మార్చి 3న ఢిల్లీలోని లలిత్ హోటల్ 770వ గదికి.. మైసూర్‌లో షూటింగ్ చేస్తున్న హీరోయిన్‌ను బెదిరించి పిలిపించు కున్నారని, రూ.50 కోట్లు ఇస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌కు ఎన్టీఆర్, చంద్రబాబు రాజకీయ భిక్ష పెట్టారని.. దొంగ పాస్‌పోర్టులు సృష్టించిన చరిత్ర కేసీఆర్‌దేనని గజ్జెల కాంతం విరుచుకుపడ్డారు. ఎన్నికల కోసం జగన్‌కు రూ. 200 కోట్లు.. మహారాష్ట్ర, బీహార్, పంజాబ్, ఢిల్లీకి కోట్లాది రూపాయలను కేసీఆర్ పంపారన్నారు. అఖిలేష్ యాదవ్, కుమారస్వామికి కేటీఆర్ డబ్బులు పంపారని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా, రాహుల్‌పై కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం వల్లే కేటీఆర్ మంత్రి అయ్యారని, రాహుల్ కాలి గోటికి కూడా కేటీఆర్ సరిపోరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందని, కేటీఆర్ కుటుంబం ఏం త్యాగం చేసిందని గజ్జెల కాంతం ప్రశ్నించారు. చట్టాలు, రాజ్యాంగంపై కేటీఆర్‌కు గౌరవం, జ్ఞానం లేదని, చరిత్ర తెలియదని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి సొంత ఇల్లు కూడా లేదని.. కేటీఆర్ లాగా రాహుల్, రేవంత్‌లు దోచుకోలేదని గజ్జెల కాంతం పేర్కొన్నారు.

## సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

**-మొదటిపేజీ తరువాయి:** దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో సైబర్ క్రైమ్‌పై హెల్ప్ డెస్క్ ఏర్పాటైందని వివరించారు. సైబర్ క్రైమ్‌ల్లో బాధితుల సంఖ్య పెరుగుతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే 1930కి ఫోన్ చేయాలని బాధితులకు సూచించారు. సైబర్ దాడికి గురైతే మ్యూల్ ఖాతాలకు నగదు బదిలీ అయి.. విత్ డ్రా చేస్తారన్నారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే గో÷-డలెన్ అవర్‌ను వినియోగించుకోవాలంటూ బాధితులకు ఆయన కీలక సూచన చేశారు. నేరం జరిగిన గంట లోపు ఫిర్యాదు చేస్తే నగదు ఫ్రీజ్ అవుతుందన్నారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి.. ఫిర్యాదు చేస్తే సరిపోదన్నారు. అనంతరం స్థానిక పోలీసులకు సైతం ఫిర్యాదు చేయాల్సి ఉందని చెప్పారు. కానీ చాలా మందికి ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియడం లేదన్నారు. నూతన విధానం ద్వారా బాధితులు తమ ఫిర్యాదును పోస్ట్ ద్వారా లేదా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ద్వారా పంపవచ్చన్నారు. సైబర్ మిత్ర సెల్‌లోని పోలీసులు.. బాధితులకు ఫోన్ చేసి ఫిర్యాదు ఎలా రాయాలి? ఏయే సెక్షన్లు వర్తిస్తాయనే విషయాలపై అవగాహన కల్పిస్తారు. ఇంటి నుంచే ఎఫ్ఐఆర్ పొందే సౌకర్యాన్ని కల్పించడం ద్వారా 100 శాతం కేసుల నమోదును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ట్రయిల్‌లో భాగంగా 86 మందికి ఫోన్ చేశామని.. వారి నుంచి మంచి స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ సైబర్ నేరానికి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలంటూ ప్రజలకు స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై తరచూ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారంటూ హైదరాబాద్ పోలీసులను నగర సీపీ సజ్జనార్ ప్రశంసించారు.

## మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-మొదటిపేజీ తరువాయి:** వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటనలోని మృతులంతా బీహార్ వాసులుగా గుర్తించారు. వీరిలో బీరు బాయ్ (30), సంతోష్ (30), సూరజ్ (18) ఉన్నారు. డీసీఎంలో ఉన్న టైల్స్ కూలీల మీద పడటంతో ముగ్గురు మృతిచెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.టైల్స్‌ను హైదరాబాద్ నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్రేన్ సహాయంతో రహదారిపై నుంచి లారీని, డీసీఎంను తొలగించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మిర్యాలగూడలోని ఈ రహదారిపై ప్రయాణించే సమయంలో అత్యంత జాగ్రత్తగా వెళ్లాలని పోలీసులు సూచించారు. పరిమితికి మించి లోడ్‌తో వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## రామగుండం, నీరుకుల్ల గోలివాడ సమక్క సారలమ్మ జాతర నిర్వహణ పై సమీక్షించిన అదనపు కలెక్టర్ డి వేణు

-పెండింగ్ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి
-జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి- 09 ( తెలంగాణ పత్రిక )




జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రామగుండం గోదావరి నది వద్ద, అంతర్గాం గోలివాడ , సుల్తానాబాద్ లోని నీరుకుల్ల వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,మన జిల్లాలో గోదావరిఖని, గోలివాడ, నీరుకుల్ల ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు 5 లక్షల పైగా భక్తులు రానున్న నేపధ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతర నిర్వహణకు సంబంధించి జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జనవరి 28 నుంచి జనవరి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని , అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలన్నారు. జాతర సందర్భంగా పారిశు ద్యంనిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహించు ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చుట, స్నానాలు ఆచరించ డానికి షవర్స్, స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టి ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు 4 రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్టు డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పుణ్య స్నానాలు చేసే ప్రాఅంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలోని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర నిర్వహణ అంశంలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు కుమార స్వామి, జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టిపిసి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్2026 సన్నాహక ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

సంగారెడ్డిజనవరి 09(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

ఈ నెల 18 నుండి 23 వరకు నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (ూ×ూఫీ) ఏర్పాట్లపై బుధవారంరామచంద్రపురం మండలం కొల్లూరు లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ లో సన్నాహక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు హాజరై ముందస్తు ఏర్పాట్లను కమిటీ వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా 22 కమిటీలకు సంబంధించిన కన్వీనర్లను వారి కార్యాచరణ ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణకు సంబంధించి అన్ని లైన్ డిపార్ట్మెంట్ల జిల్లా స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు, గైడ్ టీచర్లు పాల్గొననున్నారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి 7.30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ, సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ నిర్వహణ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కంటే భిన్నంగా ఉంటుందని, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే విద్యార్థుల భాషలు, ఆహారపు అలవాట్లు, సాంస్కృతిక భిన్నతలను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమ నిర్వహణ చేయాల్సి ఉంటుందని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, మన జిల్లాకు వచ్చిన ఈ ప్రతిష్టాత్మక అంతర్రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పలు సూచనలు చేశారు. గత 30 రోజులుగా పకడ్బందీ ప్రణాళికతో సైన్స్ ఫెయిర్‌ను



విజయవంతం చేసేందుకు జిల్లా నోడల్ అధికారి లింభాజీ, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, కమిటీ కన్వీనర్లు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని జిల్లా విద్యాధికారి తెలిపారు. ఈ సమావేశంలో గాడియం స్కూల్ ఏజీఎం ప్రభాకర్ రెడ్డి, నారాయణ స్కూల్ ప్రిన్సిపల్, తదితర విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏళ్లుగా ఎదురుచూపు- నేడు ఆశ కిరణం

-నిరుపేదల హక్కుల కోసం రంగంలోకి జగ్గారెడ్డి

సదాశివపేట, డిసెంబర్ 9, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలో శుక్రవారం సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ గత కాంగ్రెస్ పాలనలో జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సిద్దాపురం కాలనీలో 5000 మంది నిరుపేద కుటుంబాలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే, అనంతరం టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా పట్టాలకు సంబంధించిన పొజిషన్ చూపించాల్సిన బాధ్యతను నిర్వర్తించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దీంతో అప్పటి నుంచి 5 వేల నిరుపేద కుటుంబాలు తమకు కేటాయించిన ఖాళీ స్థలాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నాయని, ఇది వారి న్యాయమైన హక్కుపై చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ పరిస్థితికి ముగింపు పలుకుతూడ మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నేడు స్వయంగా పొజిషన్ చూపించేందుకు సంబంధిత జాగాలోకి రావడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, అప్పట్లో పట్టాలు పొందిన 5 వేల మంది లబ్ధిదారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, బిట్ల ప్రేమ్ కుమార్, వెంకన్న లడ్డు, తుకారం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## విద్యాలయాల్లో నాణ్యమైన భోజనం అందించాలి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 09:

వనపర్తి జిల్లా విద్యాలయాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి పట్టణం మర్రికుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, నూనె, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. స్టాక్ వచ్చిన సమయంలో ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలను విద్యార్థులే పరిశీలించే విధంగా ఏర్పాటు చేసి, ఇందుకు సంబంధించిన రిజిస్టరులో విద్యార్థుల సంతకాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వంటగదిని పరిశీలించిన కలెక్టర్ భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాలయాల్లో పారిశు ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా విద్య అధికారి అబ్దుల్ ఘని, సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రన్నింగ్ పోటీలలో జడ్ పి హైస్కూల్ బాలికల ప్రతిభ



కామారెడ్డి టౌన్, జనవరి 09 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )

జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీల్లో భిక్నూర్ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థినులు ఘన విజయం సాధించారు. ఈరోజు జరిగిన పోటీల్లో నందిని (ఖ-14 విభాగం) గోల్డ్ మెడల్, శ్రీ విద్య (ఖ-20 విభాగం, 400మీటర్లు) గోల్డ్ మెడల్, మధుప్రియ (ఖ-12 విభాగం, 400మీటర్లు) గోల్డ్ మెడల్ సాధించి జిల్లాకు కీర్తి తెచ్చారు. విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై మళ్లీ తమ ప్రతిభను చాటుకునే అవకాశం దక్కించుకున్నట్లు క్రీడా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శారీరక విద్యా ఉపాధ్యాయులు విద్యార్థినుల విజయంపై ఆనందం వెలిబుచ్చి, వారికి అభినందనలు తెలిపారు. జిల్లా క్రీడా సంఘం, తల్లిదండ్రులు, సహవిద్యార్థులు విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలుపుతూ, రాష్ట్రస్థాయిలో కూడా అలాంటి ఘనతను కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఈనెల10 నుంచి 16వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

-జిల్లా విద్యా అధికారి జి.శారద

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -09 ( తెలంగాణ పత్రిక )

జనవరి 10 నుంచి 16 వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించమని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేటుపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, కరస్పాండెంట్ లకు తెలియచేయునది సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనవరి10వ తేదీ నుంచి16 వరకు ప్రభుత్వము అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించనైనది. ప్రభుత్వము ప్రకటించిన విధముగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు విధిగా సెలవులు ప్రకటించాలని,ఏదేని పాఠశాలలు నడిపిస్తున్నట్లు తమ దృష్టికి సమాచారం వచ్చినట్లయితే సెలవుల్లో ఉపాధ్యాయులను పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసినట్లయితే అట్టి పాఠశాలల యజమాన్యముల పైన కఠిన చర్యలు తీసుకుంటామని, పాఠశాలలకు సంబంధించిన వివరములను ఉన్నతాధికారులకు సిఫారసు చేయవలసి వస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద ఒకప్రకటనలో తెలిపారు.

## చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక, దమ్మపేట(జనవరి 09)

దమ్మపేట మండలం, మందలపల్లి గ్రామంలో గల దమ్మపేట మండల కమ్మ సంఘం కార్యాలయంలో కుల పెద్దలు పోతినేని శ్రీరామ వెంకట్రావు ఆధ్వర్యంలో చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గడ్డిపాటి సత్యం, పారుపల్లి భద్రం, కొంకా శ్రీనివాసరావు, అల్లాడ రమాదేవి, తూమాటి మల్లేశ్వరరావు, బోళ్ళ మోహన్ రావు, ఈలప్రోలు కిరణ్ బాబు, యలమర్తి కిషోర్ కుమార్, పారుపల్లి రజిని, పెనికిలపాటి హరి నాయుడు, పెనికలపాటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన నూతన పోలీస్ కమిషనర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 09 (తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నూతన కమిషనర్ ఆఫ్ పోలీస్ గా సాధన రష్మీ మెరుమాళ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కె. హైమావతిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. 2019 ఐపిఎస్ బ్యాచ్ కి చెందిన ఆమె హైద్రాబాద్ నార్త్ జోన్ డిసిపిగా పనిచేసి బదిలీపైన జిల్లాకు విచ్చేశారు. ఇక్కడ పనిచేసిన విజయ్ కుమార్ ఎస్బి జాయింట్ కమిషనర్ పోలీస్ హైదరాబాద్ గా బదిలీ అయ్యారు. జిల్లాలో శాంతి భద్రతలు మరియు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై కాసేపు ఇరువురు చర్చించుకున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఎఫ్ డి ఆర్ డామేజ్ కింద మూడు లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**ఆమనగల్లు జనవరి 9తెలంగాణ పత్రిక**

అకాల వర్షానికి నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామం నుండి గోకారం గేట్ వరకు రోడ్డు గుంతలు గుంతలుగా అవడంతో రాకపోకలకు ఇబ్బంది ఉందని గమనించి చంద్రాయన్ పల్లి సర్పంచ్ చిలికేశ్వర శంకర్, మాజీ ఎంపీపీ సాంబయ్య గౌడ్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మట్టి రోడ్డు మరమత్ కోసం ఎఫ్ డి ఆర్ డ్యామేజ్ కింద 3లక్షల రూపాయలు మంజూరు చేశారు. సర్పంచ్ శంకర్, బాధగొని సాంబయ్య గౌడ్ రోడ్డు పనులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన శుక్రవారం రోజున చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, మాజీ ఎంపీపీ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చంద్రాయనపల్లి గ్రామం పైన ఎంతో ప్రేమ ఉందన్నారు. ఏ సమస్య ఉన్న ,ఏది అడిగిన వెంటనే స్పందించి వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చంద్రాయన్ పల్లి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీ పని, జిపిఓ ఆంజనేయులు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలికేశ్వర నారాయణ, ఉపాధ్యక్షుడు కోట్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధగోని వెంకటయ్య, శ్రీ ఆంజనేయ గుడి చైర్మన్ సందడి సీతారామరెడ్డి, రామ్ రెడ్డి, పుష్ మాల్, విజయ్ వెంకటేష్, కొమ్మ గోని బాలస్వామి, జమ్ముల సత్తయ్య, కొట్ర గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు 2026 సంవత్సర డైరీ ప్రారంభోత్సవం

**-జడ్పీహెచ్ఎస్ కర్నల్ గ్రామంలో ఆవిష్కరించారు**



**సంగారెడ్డి జనవరి 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......**

పి ఆర్ టి యు ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర డైరీ ప్రారంభోత్సవం కార్యక్రమం జడ్పీహెచ్ఎస్, కర్నల్ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైకోడ్ మండలం విద్యాధికారి (ఎం ఈ ఓ) టి మానేయ హాజరై డైరీని అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కర్నల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ నర్సింలు, ఎంపీపీ ఎస్ రైకోడ్ ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్, అలాగే ఉపాధ్యాయులు శ్రీ ప్రకాష్, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పి ఆర్ టి యు డైరీ ఉపాధ్యాయులకు ఒక మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని, విద్య వృత్తి సంబంధిత సమాచారం ఒకే చోట అందుబాటులో ఉండటం వల్ల ఉపాధ్యాయుల దైనందిన పనిలో ఎంతో సహాకా రిగా ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని వారన్నారు. ఈ కార్యక్రమం సీనియర్ పూర్వక వాతావరణం లో విజయవంతంగా ముగిసినది విద్యార్థుల సేవకు పని చేస్తే ఉపాధ్యాయులకు మెరుగైన గౌరవం దక్కుతుందని తెలిపారు. అలాంటప్పుడు పి ఆర్ టి యు డైరీ ని ఆవిష్కరించడం అభినందనీయమని తెలిపారు.

## గండుగులపల్లి లో ఘనంగా ఆంధ్రప్రభ క్యాలెండర్ ఆవిష్కరణ

**తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 9**



దమ్మపేట మండలం గండుగులపల్లి లో శు క్రవారం ఆంధ్రప్రభ క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర నీటి పారుదల సి ఏ డి ఆహార పౌర సంబంధాల శాఖల మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి , అశ్వారావుపేట , సత్తుపల్లి ఎమ్మెల్యేలు జారే ఆది నారాయణ , మట్టా రాగమయి ,ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లతో దమ్మపేట ఆంధ్రప్రభ రిపోర్టర్ ఈశ్వర్ .

# నీటి మూటలు అయిన నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు





**-ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి అశోక్ నగర్ లైబ్రరీకి వెళ్ళాలి.**
**- తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే**

**నంగునూరు, జనవరి 9(తెలంగాణ పత్రిక):**

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే అశోక నగర్ లోని సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి నిరుద్యోగులతో మాట్లాడాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని ఆయిల్ పామ్ ప్యాక్టరీని తన్నీరు హరీశ్ రావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ వేలమంది పోలీసులను రక్షణగా పెట్టుకుని అశోక్ నగర్ లో రేవంత్ రెడ్డి సినిమా టాకీస్ ప్రారంభానికి పోతున్నాడే తప్ప నిరుద్యోగుల వద్దకు వెళ్లే ధైర్యం చేయడంలేదన్నారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సెంట్రల్ లైబ్రరీకి పోయి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి పాటించుకోవడం లేదన్నారు. దిల్ షుఖ్ నగర్ విద్యార్థులు రోడ్ పైకి వచ్చి ధర్నా చేస్తున్నారని, అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి పోయి ఇచ్చిన హామీ ఏమైందని నిలదీశారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి పోవాలని డిమాండ్ చేశారు.

**కేసీఆర్ కల నిజమవడం సంతోషం**

సిద్దిపేట నియోజక వర్గం నంగునూరు మండలం నర్మెటలో పూర్తి స్థాయిలో పామాయిల్ నూనె ఉత్పత్తిని ప్రారంభించిందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కలలు నేడు నిజమవడం ఆనందంగా ఉందని హరీశ్ రావు అన్నారు. రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కరోనా వచ్చినపుడు కూడా కేసీఆర్ రైతు బంద్ అపలేదన్నారు. రైతులకు సాగు నీళ్ల బాధ లేకుండా కేసీఆర్ చేశాడన్నారు. కేసీఆర్ బిస్కెట్ల తరహాలో ట్రాన్స్ ఫార్మర్ సరఫరా చేశాడని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ఎరువుల కొరత లేదని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని అద్భుతంగా తీర్చి దిద్దారని తెలిపారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగం వ్యవస్త అస్తవ్యస్తమైందన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ 12 గంటలకు మించి రావడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ యూరియా కోసం యాప్ లు తీసుకు వచ్చి రైతులను ఇబ్బందులు పెడుతొందన్నారు. కాంగ్రెస్ రైతుల ఉసురు పోసుకుంతున్నదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు పంటలకు రైతు బంద్ ఎగ్గొట్టాడని అన్నారు. వానాకాలం పంట రూ.600కోట్ల బోనస్ పెండింగ్ పెట్టిందన్నారు. రెండేళ్ల లో ఒక్క గజం కాళేశ్వరం కాలువ తవ్వలేదని విమర్శించారు. రూ.అయిదు కోట్లు ఖర్చు చేస్తే కాలువల ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులపై కక్షగట్టి పనిచేస్తున్నాడని విమర్శించారు. రెండేళ్లలో పంటల బీమా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని తెలిపారు. కొంతమంది కాంగ్రెస్ నేతలు ఆయిల్ పామ్ తామే మంజూరు చేశామని అని మొండి వాదన చేస్తున్నారని విమర్శించారు. 2021 మార్చి 25 వ తేదీన ఆయిల్ పామ్ ప్యాక్టరీ పెట్టడానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 2021జూన్ 5 వ తేదీ అశ్వారావు పేట నుండి ఆయిల్ పామ్ మొక్కను తెచ్చి ఇక్కడ నాటినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సిద్ధిపేట జిల్లాలో 14,075ఎకరాల ఆయిల్ పామ్ తోట సాగవుతోందన్నారు. నర్మెటలో 65 ఎకరాల్లో రూ.300 కోట్ల అంచనాలతో 2022 ఏప్రిల్ 13 వ తేదీన ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశామన్నారు. ఇప్పటి వరకు 3500 టన్నుల క్రషింగ్ చేస్తున్నామన్నారు. సిద్దిపేటకు గోదావరి జలాలలను సిద్ధిపేటకు తీసుకురావాలన్న 40 ఏళ్ల కల కాళేశ్వరం ప్రాజెక్టుతో నెరవేరిందన్నారు. ప్రాజెక్టు వల్ల సిద్ధిపేట జిల్లాలో ఎనిమిది వేల ఎకరాల నుండి 80 వేల ఎకరాలకు వరి సాగు విస్తీర్ణం పెరిగిందని చెప్పారు. నర్మెటలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో రిఫైనరీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 600 మెట్రిక్ టన్నుల క్రూడ్ పామ్ ఆయిల్ వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుడి మీద ఒట్టు పెట్టి సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదన్నారు. సిద్దిపేట నియోజక వర్గంలో 22 వేల మందికి రుణమాఫీ కాలేదన్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నాడని, నర్మెటలో ఫ్యాక్టరీ ప్రారంభించడానికి వస్తే సిద్దిపేట నియోజకవర్గం లో 22 వేల మంది రైతులకు రుణ మాఫీ కావాలని అడుగుతానన్నారు. 22 వేల మంది రుణ మాఫీ కానీ రైతులతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చి, రుణ మాఫీ చేసే దాక రైతులతో ఇక్కడే కూర్చుంటామన్నారు.కెసిఆర్ కట్టిన వాటిని రేవంత్ రెడ్డి ప్రారంభిస్తూ అభివృద్ధిలో ఉన్న.. ఉన్న పనులు ఆపుతున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వేలేటి రాధాకృష్ణ శర్మ, వేముల వెంకటరెడ్డి, రాగుల సారయ్య, జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, శ్రీహరి, దువ్వల మల్లయ్య, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేశ్ గౌడ్, బద్దిపడగ కిష్టారెడ్డి, శనిగరం బాబు, బెదురు తిరుపతి, నిమ్మ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమ సంసిద్ధతపై కార్యశాల

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 9 తెలంగాణ పత్రిక**



గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ 'పరిశ్రమ సంసిద్ధత' పేరిట శుక్రవారం ఒకరోజు కార్యశాలను నిర్వహించింది. టారో హీలర్, సంఖ్యాశాస్త్ర నిపుణురాలు, జీవిత లక్ష్యం, మనస్తత్వ కోచ్, ఎనర్జీ వెల్నెస్ మెంటార్ లిప్పీ భల్లాతో పాటు ప్రిన్స్ టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ కుమార్ కొట్టక్కి ఈ కార్యశాలలో ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. స్వీయ-అవగాహనతో కూడిన శాస్త్రీయ ఆలోచన, అంతర్గత సమతుల్యత దృష్టి, ఉత్పాదకత, నిర్ణయం తీసుకోవడం, వృత్తిపరమైన నైపుణ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. అనుభవపూర్వక కార్యకలాపాల ద్వారా, మానసిక దృష్టి, శ్వాస నియంత్రణ, శక్తి అవగాహన, చేతన చర్య వంటి భావనలను తెలుసుకోవడంతో పాటు ఔషధాలలో సమతుల్యతను పునరుద్ధరించడం, మనస్సులో సమతుల్యతను కాపాడుకోవడం మధ్య సారూప్యాలను తెలియజేశారు. కీలకమైన కార్యకలాపాలైన భావోద్వేగ భారాన్ని గుర్తించడం, శ్వాస ద్వారా దృష్టిని నియంత్రించడం, వ్యక్తిగత శక్తి నమూనాలను అర్థం చేసుకోవడం, ప్రతిచర్య నుంచి బుద్ధిపూర్వక ప్రతిస్పందనల గురించి వివరించారు. ఏకాగ్రతను పెంపొందించడానికి, పరధ్యానాలను నియంత్రించడానికి, నిర్ణయాలపై శక్తి ప్రభావాలను గుర్తించడానికి, తార్కిక తార్కికతను స్వీయ-అవగాహనతో అనుసంధానించే విధానాలను విశదీకరించారు. తొలుత, కార్యశాల నిర్వాహకుడు డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ అతిథులను స్వాగతించి, సత్కరించారు. నిర్వాహక కార్యదర్శి డాక్టర్ గటడి శ్రీకాంత్ కార్యశాల లక్ష్యాలను వివరించారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. కార్యశాల సమన్వయకర్త డాక్టర్ బేద దుర్గాప్రసాద్, అధ్యాపకులు తదితరులు కూడా పాల్గొన్నారు.

## కొల్లూరులో తొమ్మిది ఎకరాల ప్రైవేటు భూమి కబ్జాకు అర్ధరాత్రి యత్నం

**-200 మందితో దాడిచ సెక్యూరిటీ గార్డుల కిడ్నాప్డ్ 32 మంది అదుపులోకి**

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 9 తెలంగాణ పత్రిక**





సైబరాబాద్ పరిధిలోని సంగారెడ్డి జిల్లా కొల్లూరు గ్రామంలో రాత్రికి రాత్రే కోట్ల రూపాయల విలువైన ప్రైవేటు భూమిని కబ్జా చేసేందుకు గుర్తుతెలియని వ్యక్తులు చేసిన యత్నం కలకలం రేపింది. అర్ధరాత్రి సమయంలో సుమారు 200 మందికి పైగా దుండగులు వాహనాల్లో వచ్చి చెట్లు నరికి, ప్రహరీ గోడలను తొలగించి కంచె వేసేందుకు ప్రయత్నించారు. రాత్రి 9 గంటల సమయంలో జి. మాదవి (భర్త: భగవంత్ రెడ్డి)కు చెందిన సర్వే నంబర్ 192/ఆ9/ అ లోని 5.12 గుంటల భూమి, అలాగే చదలవాడ శ్రీనివాస్‌కు చెందిన 4 ఎకరాల ఏషియన్ టింబర్ డిపో స్థలానికి దుండగులు చేరుకున్నారు. మాదవికి చెందిన భూమిలో ఉన్న టేకు, వెదురు చెట్లను నరికివేసి అక్కడ కంటైనర్‌ను ఏర్పాటు చేశారు. శ్రీనివాస్‌కు చెందిన టింబర్ డిపో ప్రహరీ గోడను జేసీబీల సహాయంతో పూర్తిగా తొలగించారు. డీసీఎం వ్యాన్లు, ట్రాలీ ఆటోలు, ఇతర వాహనాల్లో రేలింగ్ పైపులు, నేమ్ బోర్డులు తీసుకొచ్చిన దుండగులు భూమిలో రేలింగ్ పైపులు పాతే పనిని ప్రారంభించారు. ఈ క్రమంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు సెక్యూరిటీ గార్డులను కిడ్నాప్ చేసి నార్సింగి వద్ద వదిలిపెట్టినట్లు సమాచారం. మరోవైపు వాచ్‌మెన్ రూమ్‌లోకి వెళ్లి అక్కడున్న దంపతులపై దాడి చేసి చంపేస్తామని బెదిరించారు. కిడ్నాప్‌కు గురైన సెక్యూరిటీ గార్డుల్లో ఒకరు ఫోన్ ద్వారా సూపర్‌వైజర్‌కు సమాచారం అందించడంతో వెంటనే కొల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో భాగంగా రాత్రికి రాత్రే సుమారు 20 మంది మహిళలు, 12 మంది పురుషులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొల్లూరు సీఐ గణేష్ పటేల్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భూకబ్జా యత్నం వెనుక ఉన్న వ్యక్తులు ప్రణాళికపై పోలీసులు లోతుగా విచారణ చేపడుతున్నారు.

# అభివృద్ధి పేరుతో మోసం మున్సిపాలిటీలో అవకతవకలు

-నిధులు పేపర్లకే పరిమితం చెలిమిల్లకు అభివృద్ధి దూరం
-పెబ్బేరులో బిజెపి జెండా ఎగరవేస్తాం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 09:

పెబ్బేరు పట్టణ కేంద్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు గెలిచి పెబ్బేరు మున్సిపాలిటీపై భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేస్తామని పెబ్బేరు పట్టణ బీజేపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతి కుమార్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత కొద్ది రోజులుగా బీజేపీ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు పునరావృతం కాకుండా అవగాహన కల్పిస్తూ, బీజేపీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని ప్రజల్లో సామాజిక స్పృహను నింపుతున్నామని పేర్కొన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలకు చెందిన మాజీ కౌన్సిలర్లు ఉన్న వార్డుల్లో ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన కూడా పోలేదని మండిపడ్డారు. ముఖ్యంగా మంచినీరు, డ్రైనేజీ సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు గొప్పలు చెప్పుకుంటున్నాయే తప్ప, వాటిని సక్రమంగా ఖర్చు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. పెబ్బేరు పట్టణంలోని కొన్ని వార్డుల్లో బీజేపీ బలంగా ఉండటాన్ని




తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు నిధులు రాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. విడుదల చేసిన నిధులు కేవలం పేపర్లకే పరిమితమవుతున్నాయని, ఎక్కడా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు జరగలేదని విమర్శించారు. ప్రధానమైన వనపర్తి రోడ్డు పనుల్లో కూడా అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెబ్బేరు మున్సిపాలిటీలో చెలిమిల్ల గ్రామాన్ని కలిపినప్పటికీ అభివృద్ధికి నోచుకోకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే మేఘా రెడ్డి విడుదల చేయించిన నిధుల్లో చెలిమిల్ల గ్రామానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. శ్మశానవాటిక సదుపాయం లేక, అంతిమ యాత్రల సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పెబ్బేరు పట్టణంలోని ఆలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే పుట్టినరోజు కానుకగా ఎస్డీఎఫ్ నిధుల నుంచి నిధులు కేటాయించినప్పుడు, చెలిమిల్ల గ్రామంలోని ఆలయాలు, శ్మశానవాటికకు నిధులు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హేమా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగా గౌడ్, నాయకులు కంచ ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీకాంత్, శివనారాయణ, సర్వేశ్వర్, రఘు, రవితేజ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పేపల్లిలో ఇక్రిసాట్ రైతు క్షేత్ర ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమం






తెలంగాణ పత్రిక జహీరాబాద్ ప్రతినిధి, జనవరి 09,

సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం ఇప్పేపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ సహకారంతో ఇక్రిసాట్,వ్యవసాయ శాఖ సహకారంతో మట్టి ద్వారా సంక్రమించే వ్యాధులు మరియు కీటకాల తెగుళ్ల సమగ్ర నిర్వహణపై రైతు క్షేత్ర ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో, ఫుసేరియం విల్ట్, డ్రై రూట్ రాట్, కాలర్ రాట్ వంటి నేల ద్వారా సంక్రమించే వ్యాధులు; ఫోడ్ ఫ్లై, మరుకా, పాడ్ బోరర్ మరియు పాడ్ సక్కింగ్ బగ్స్ వంటి కీటకాల తెగులు ఉద్భవిస్తున్నాయి మరియు గణనీయమైన దిగుబడి నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఇక్రిసాట్ శాస్త్రవేత్త డాక్టర్ జాబా జగదీష్ కీటకాల-తెగులు నిర్వహణ గురించి వివరించారు మరియు డాక్టర్ రామనగౌడ నేల-మొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సంస్కృతి మరియు జీవ పద్ధతులను అవలంబించడం ద్వారా సమగ్ర వ్యాధి నిర్వహణ గురించి మాట్లాడారు. ఇక్రిసాట్ నిపుణులు వ్యాధి మరియు కీటకాల క్షేత్ర నిర్ధారణను కూడా ప్రదర్శించారు; .అగ్రిబ్రిడ్జ్ క్రిషివాస్ ఉపగ్రహ సాధనాలను ఉపయోగించి ఒత్తిడి/వ్యాధిని ముందుగా గుర్తించే విధానాన్ని శ్రీ సందీప్ చూపించారు. సమీప గ్రామాల నుండి 80 మంది రైతులు అవగాహన కార్యక్రమాలకు హాజరయ్యారు. అన్ని క్లస్టర్ల నుండి మొగుడంపల్లి ాూా హసినుద్దీన్ మరియు ాజూా హాజరై రైతులతో సంభాషించారు, కొంతమంది రైతులు తమ పంటలను నిర్వహించడానికి ప్రారంభ గుర్తింపు యాప్‌ను ఉపయోగించడం, బయో ఏజెంట్ల చికిత్స మరియు దిగుబడిని పెంచడానికి పల్స్ మ్యాజిక్‌ను ఉపయోగించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి





-ఓసి జేఏసీ నేతలు కిషన్ రెడ్డి, మహంకాళి రాజన్న
-ఓసి ల సింహ గర్జన సభ సక్సెస్ కోసం జగిత్యాలలో బైక్ ర్యాలీ

తెలంగాణ పత్రిక జనవరి 19 జగిత్యాల జిల్లా ప్రతినిధి

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఓసి జేఏసీ జగిత్యాల జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మహంకాళి రాజన్న లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జనవరి 11నవరంగల్ లోలక్ష మందితో నిర్వహించ తలపెట్టిన ఓసి ల సింహగర్జన సభవిజయవంతం చేయడానికి గాను శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓసి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. జగిత్యాల టౌన్ హాల్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ టవర్ సర్కిల్, మార్కెట్, పాతబస్టాండ్, తహసీల్ చౌరస్తా, యావర్ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు సాగింది. రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న, కో కన్వీనర్లు కోప్పెర వెంకట్ రెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ లు ప్రసంగిస్తూ...ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని 5 ఏళ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్లూఎస్ వారికి కేటాయించిన మిగిలి పోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.



ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుంచి 70 మార్కులకు తగ్గించాలని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. తమ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్ళేందు కోసం ఈనెల 11 న సాయంత్రం 3 గంటలకు హన్మకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో లక్ష మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి "ఓసి ల సింహగర్జన" భారీ బహిరంగ సభకు ఓసిలంతా రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐకాస నాయకులు పిలుపు నిచ్చారు. మోటారు సైకిల్ ర్యాలీలో నాయకులు మోతే ఉమాపతి శర్మ,ఎన్నం రాంరెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, దేవరశెట్టి జనార్దన్, మందల గోపాల్ రెడ్డి,ఉత్తూరి గంగాధర్, అయిల్నేని స్వప్న, సంత గౌతమ్ రెడ్డి, సిరిసిల్ల వేణుగోపాల్,బండారి చంద్రశేఖర్, నూనె శ్రీనివాస్, కరండ్ల మహేష్, బొల్లం పాపన్న, యాంసాని శ్రీనివాస్, సంతోష్, సూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ సర్కిల్ అభివృద్ధిపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 9 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని వార్డు నెం.270 బీరంగూడ, 271 అమీన్పూర్ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తిచేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. GHMCలో విలీనమైనప్పటికీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వర్షపు నీటి పారుదల, చెరువులు, శ్మశానవాటిక అభివృద్ధి వంటి కీలక పనులు పూర్తికాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వర్షాకాలంలో సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని వివరించారు. ఇప్పటికే మంజూరైన టెండర్ పనులు త్వరగా పూర్తి చేయాలని, అవసరమైన చోట కొత్త అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ కాంగ్రెస్ అధ్యక్షులు జి. శశిధర్ రెడ్డి, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ బి. సుధాకర్ యాదవ్, దండు రమేష్ యాదవ్, మల్లేష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతా గ్రామ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తా

-నంది కంది సర్పంచ్ రాచర్ల ప్రవంతి విజయభాస్కర్ రెడ్డి



సదాశివపేట,డిసెంబర్ 9, (తెలంగాణ పత్రిక)

రేషన్ బ్యాగుల పంపిణీలో సర్పంచ్ రాచర్ల ప్రవంతి విజయభాస్కర్ రెడ్డి ఆదరించి గెలిపించిన నంది కంది గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతానని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని నంది కంది గ్రామ సర్పంచ్ శ్రీమతి రాచర్ల ప్రవంతి విజయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వం ద్వారా అందజేసే రేషన్ బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పార్టీ పెద్దలైన జగ్గారెడ్డి. టీజీఐ ఐసిచైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహాయ సహకారాలతో గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింటూ గౌడ్, రఘువీరారెడ్డి,ఉప సర్పంచ్ ఆకుల శివరాం, పెంటయ్య, యవాన్, సంజీవరావు, దిలీప్,చిన్న, తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన

దేవరుప్పుల, జనవరి 9 (తెలంగాణ పత్రిక):




ఎంపిపిఎస్ మధాపూర్‌లో శుక్రవారం రోడ్డు భద్రత మహోత్సవాల పై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరుప్పుల కూర సుజన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం ఎంతగానో అవసరమని ఆయన వివరించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం తాగుతూ ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మధాపూర్ సర్పంచ్ పంజాల శ్రీధర్ మాట్లాడుతూ సామాజిక అవగాహన కార్యక్రమాలను పండుగలతో కలిపి నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ నల్ల లలిత, ఉపాధ్యాయులు, ఏ ఏ పి సి చైర్మన్, అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భిక్కనూరు 'గర్జన' వినిపించడం లేదా?

# ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కి పరిశ్రమల నిర్మాణం!





-జిల్లా అధికారులు నిద్రపోతున్నారాబి ప్రజల గొంతు వినపడటం లేదా?
-శర వేగంగా జరుగుతున్న నిర్మాణ పనులు
-భిక్కనూరు గడ్డపై తెలంగాణ మరో ఉద్యమం మొదలు ?

భిక్కనూరు,జనవరి0(తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )
బిక్కనూరు మండలంలో పారిశ్రామిక సెగలు రాజుకుంటున్నాయి.“మా ఊరికి పరిశ్రమలు వద్దు.. మా ప్రాణాలు తీసే కాలుష్యం వద్దు“ అంటూ 18 గ్రామల ప్రజలు ఏకమై గర్జిస్తున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రజాభిప్రాయ సేకరణలో మెజారిటీ ప్రజలు వ్యతిరేకించినప్పటికీ కాంట్రాక్టర్లు ఏమత్రం వెనక్కి తగ్గకుండా పరిశ్రమ నిర్మాణ పనులను వేగవంతం చేయడం ఇప్పుడు స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది.యువత ఆగ్రహంతో ఉన్న పట్టించుకోకుండా
గత కొన్ని రోజులుగా భిక్కనూరు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమకు సంబంధించిన బిల్డింగ్ పనులు రాత్రింబవళ్లు కొనసాగుతున్నాయి.సుమారు 2000 మందికి పైగా యువత, రైతులు, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు ప్రజాభిప్రాయ సేకరణకి వచ్చి తమ నిరసనను గళమెత్తినా,యంత్రాల హోరు మాత్రం తగ్గడం లేదు. “ప్రజాస్వామ్యంలో ప్రజల మాటకు విలువ లేదా?“ అని గ్రామ యువత, రైతులు న్యాయవాదులు ఆవేశంతో ప్రశ్నిస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అనేది కేవలం ప్రహసనంగా మారిందని, లోపాయికారి ఒప్పందాలతోనే ఈ పనులు సాగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

-తెరవెనుక 'హస్తం' ఏవరిది?
ప్రజల నుంచి ఇంత పెద్ద ఏత్తున వ్యతిరేకత వస్తున్నా పనులు ఆగకపోవడం వెనుక ఏవరో బలమైన శక్తుల సహకారం ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.ఎవరో అదృశ్య శక్తి అండదండలతోనే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నాయని పర్యావరణ ప్రేమికులు వాదిస్తున్నారు.“పర్యావరణాన్ని పణంగా పెట్టి,ప్రజల ఆరోగ్యాన్ని బలితీసుకునే ఏ పరిశ్రమనైనా అడ్డుకుంటాం.ఈ విషయంలో జిల్లా ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఒత్తిడితీసుకురావాలి.“ స్థానిక పర్యావరణ పరిరక్షణ రక్షకులు కోరుకుంటున్నారు.

-ప్రజాప్రతినిధుల మౌనం.. ఏన్నికల సెగ..
ఈ వివాదంపై జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాప్రతినిధుల మౌనం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని గ్రామస్తులు నిలదీస్తున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే,వచ్చే ఎన్నికల్లో ప్రజాప్రతినిధులను గ్రామాల్లోకి అడుగుపెట్టనివ్వబోమని 18 గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికే గ్రామ పంచాయతీ పాలకవర్గాలపై ప్రజలు తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారు.పరిశ్రమలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని,లేదంటే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

-మరో సమరానికి సిద్ధం...
ప్రస్తుతం భిక్కనూర్ ప్రాంతం ఒక అగ్నిపర్వతంలా మారింది. అధికారులు మొండిగా ముందుకు వెళ్తే, మరో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం తప్పదని గ్రామస్తులు సంకేతాలిస్తున్నారు. శాంతియుత నిరసనలు కాస్తా సమరంగా మారకముందే ప్రభుత్వం స్పందించి పనులను నిలిపివేయాలని కోరుతున్నారు.

-రాజకీయ పార్టీల విఫలం..
యాజమాన్యాలకు లాభం!
ఈ పోరాటంలో ప్రజలంతా ఒక్కటైనా,రాజకీయ పార్టీలు మాత్రం ఒక్కతాటిపైకి రాలేకపోతున్నాయి. క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన నిలబడాల్సిన పార్టీలు,ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, పరస్పర దూషణలకే పరిమితమవుతున్నాయి. సమస్యపై పోరాడటం కంటే, క్రెడిట్ కోసం పాకులాడుతున్నాయి.

-యాజమాన్యాలకు వరం...
పార్టీల మధ్య ఉన్న ఈ విభేదాలే పరిశ్రమల యాజమాన్యాలకు వరంగా మారాయి. రాజకీయంగా ఐక్యత లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని పనులను వేగవంతం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పరిశ్రమలు ఆగడం కలేనా?
మరోవైపు పర్యావరణ ప్రేమికులు జిల్లా యంత్రాంగంపై ఒత్తిడి పెంచుతున్నారు. అటవీ, పర్యావరణ నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న ఈ పనులను తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఒకవైపు ప్రజల ఆవేదన, మరోవైపు రాజకీయ పార్టీల విమర్శలు.. ఈ మధ్యలో భిక్కనూరు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందా లేక పరిశ్రమలు పర్యావరణాన్ని మింగేస్తాయా అనేది వేచి చూడాలి.

# ఆత్మకూరులో సీపీ కప్ కార్యక్రమం విజయవంతం





- క్రీడలతోనే విద్యార్థుల శారీరక మానసిక వికాసం పెంపొంతుంది
- సిఐ ఆర్. సంతోష్

ఆత్మకూరు: జనవరి 09, (తెలంగాణ పత్రిక):
ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో సీపీ కప్ కార్యక్రమం శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆత్మకూరు సిఐ సంతోష్ తో పాటు ఎస్ఐ తిరుపతి కలిసి సీఎమ్ కప్‌లో పాల్గొంటున్న క్రీడాకారులను ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన సిఐ సంతోష్ , క్రీడలు విద్యార్థుల శారీరక-మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ, చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని ప్రోత్సహించారు.సీపీ కప్‌లో భాగంగా తిరుమలగిరి నుంచి గుడెఫాడ్ వరకు 5 కిలోమీటర్ల వాక్ నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్, తిరుమలగిరి సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హిమ్మత్ నగర్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

-మండల విద్యాధికారిణి శోభారాణి..

వీణవంక ప్రతినిధి, జనవరి 9 ( తెలంగాణ పత్రిక).
వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ ప్రత్యేక ఆహ్వానితులుగా మండల విద్యాధికారిణి శోభ రాణి, గన్ముకుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఇద్దరు పేద విద్యార్థులకు ఉచిత స్పోర్ట్స్ యూనిఫామ్ అందించారు హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ మండల విద్యాధికారిణి శోభారాణి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ భోగి మంటలు వెలిగించి,పతంగులు ఎగరవేసి ముందస్తు సంక్రాంతి సెలబ్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతనంగా గ్రామంలో ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల్ని శోభ రాణి, శ్రీనివాస్ లు సన్మానించారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం తెలిపారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల చైర్మన్ రజిత సీనియర్ ఉపాధ్యాయులు వేణు, రవళి, రజిత,అంగన్వాడీ టీచర్లు లావణ్య, స్వరూప, ఆయమ్మలు రాధమ్మ,సమ్మక్క విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు సంతోషంగా పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలి

-కడవెండి సర్పంచ్ భాషి పాక రాములు



దేవరుప్పుల, జనవరి 9 (తెలంగాణ పత్రిక):
అంగన్వాడీల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కడవెండి గ్రామ సర్పంచ్ బాషి పాక రాములు అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణీలకు సీమంతాలు కార్యక్రమం జరగక ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ప్రాథమిక దశలో విద్యాభ్యాసం చాలా కీలకమైనదని అందుకు టీచర్లు తగు జాగ్రత్తలు తీసుకొని చక్కటి భోజనం అందించాలని సూచించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ వద్దకొండ సావిత్రి మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవసిన పోషకాహారం, ఆరోగ్య సూత్రాల గురించి వివరించారు. ఉప సర్పంచ్ నక్క రేణుక, వార్డు సభ్యులు ,అంగన్వాడీ టీచర్ విజయ అరుణ ,రహీమ్ ,కోమలత , డాక్టర్, ఏఎన్ఎం, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ పరకాల నియోజకవర్గ అధ్యక్షులుగా ఎరుకొండ రవీందర్ గౌడ్ నియామకం

- పార్టీ బలోపేతానికి దశాబ్దకాల సేవలకు గుర్తింపుగా బాధ్యతలు



ఆత్మకూరు: జనవరి 09, (తెలంగాణ పత్రిక):
కాంగ్రెస్ సేవాదళ్ పరకాల నియోజకవర్గ అధ్యక్షులుగా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘం) చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్‌ను నియమిస్తూ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బచ్చు చందర్ గురువారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మమేకమై పార్టీ బలోపేతానికి గత దశాబ్ద కాలంగా రవీందర్ గౌడ్ నిర్విరామంగా కృషి చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో ఒక్కటే ఉన్న ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున సాధించిన ఘనత ఆయనకే దక్కింది.అలాగే ఏరుకొండ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.దేశవ్యాప్తంగా కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితులు నెలకొన్న సమయంలో ప్రజలకు, విద్యార్థులకు మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేయడంతో పాటు వృద్ధులకు బ్రెడ్, పండ్లు, బియ్యం, పప్పులు అందించి ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన నాయకుడిగా రవీందర్ గౌడ్ పేరు తెచ్చుకున్నారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆయనను కాంగ్రెస్ సేవాదళ్ పరకాలనియోజకవర్గ అధ్యక్షులుగా నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు, డీసీసీ చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బచ్చు చందర్, అలాగే కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని రవీందర్ గౌడ్ స్పష్టం చేశారు.

## గ్రామీణ యువతకు సీఎంకప్ సువర్ణ అవకాశం




తెలంగాణ పత్రిక (డిసెంబర్ 9) కొడకండ్ల మండలం:
మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ నీ సర్పంచ్ దూలం మమత సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడం కోసం సీఎం కప్ సరైన వేదిక అన్నారు . అందువల్ల ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి, యువత సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్రీడలు, శరీరక మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ షన్ను, ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్న వార్డు మెంబర్లు మార్గం వంశీకృష్ణ, అందే అరుణ్ కుమార్, గ్రామ కార్యదర్శి మహేష్ కుమార్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయోలా హై స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు





తెలంగాణ దినపత్రిక : జనవరి 9.బోధన్ మండలం

బోధన్ పట్టణంలో లయోలా పాఠశాల నందు కరస్పాండెంట్ సురేష్ ఆధ్వర్యంలోని విద్యార్థులు, విద్యార్థినిలు ఉపాధ్యాయుల బృందం సంక్రాంతి వేడుకను శుక్రవారం రోజున ఘనంగా ఉత్సాహంగా జరుపుకున్నారు, ఇందులో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థినీలు రంగుల ముగ్గలతో , పూలతో అందంగా అలంకరించారు. వేడుక భాగంగా విద్యార్థులు విద్యార్థినిలు రంగ వల్లులు వేయడం, గొబ్బెమ్మలు పెట్టడం, సంప్రదాయ దుస్తులు ధరించడం, హరిదాసుల వేషధారణ, భోగి మంటలు వేయడం, గాలిపటాలు ఏర్పరచటం బొమ్మల కొలువు ఏర్పాటు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సురేష్ మాట్లాడుతూ తెలుగు సంప్రదాయ పండుగలో సంక్రాంతి పండుగ మహిళలకు చిన్నారులకు విశిష్టమైన జరుపుకుంటారు. పాఠశాలలో ఆవరణలో విద్యార్థినీయుల ఆట పాటలతో నృత్య ప్రదర్శన కనులకు ఆకట్టుకున్నట్టు ఆనందోఉత్సవంతో పాఠశాలలోని పల్లెటూరి అలంకరణ తో సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంది,ని తెలిపారు. విద్యార్థులకు సంక్రాంతి వేడుక ద్వారా సంప్రదాయ పండుగ ప్రాముఖ్యతను, సంస్కృతిని విలువలు తెలుసుకుంటారని తెలిపారు. ఈ వేడుక ద్వారా విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, సంస్కృతిని నేర్పించడం పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ సురేష్ ఉపాధ్యాయల బృందం, విద్యార్థులు, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాలలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు స్వీకరణ

-గిరిజన గురుకుల బాలుర ప్రిన్సిపల్ యం డి ముజీబుద్దీన్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 9:(తెలంగాణ పత్రిక):-



2026 -27 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో ప్రవేశాలకు అర్హులైన ఎస్సీ,ఎస్టీ ,బీసీ, జనరల్ విద్యార్థులు ఈనెల 21వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల (బాలురు) అవంతిపురం ప్రిన్సిపల్ యం ముజీబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలతో పాటు నివాస ధ్రువీకరణ పత్రం,బోనఫైడ్ సర్టిఫికెట్, పరీక్ష రుసుం 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.5వ తరగతి పరీక్షలతో పాటు 6,7,8,9 తరగతులలో మిగిలిన సీట్లకు కూడా భర్తీకి అవకాశం ఉందని వారు తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22వ తేదీన ఆదివారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

దేవరుప్పుల, జనవరి 9 (తెలంగాణ పత్రిక):



మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన దూడల రాజు ఇటీవల ప్రమాదానికి గురికాగా, రూ. రెండు లక్షల పదివేల సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకులు తిరుమణి నాగరాజు గౌడ్, ఎస్. రంగయ్య అందించారు. గ్రామానికి చెందిన పగిడిపల్లి సతీష్ గౌడ్, పుప్పాల సోమేశ్వర్, బి. మల్లేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన దుక్కిడి రాజుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రెండు లక్షల పదివేలు సహాయాన్ని ఇప్పించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలిపారు.ం

# మిర్యాలగూడ లో ఘోర రోడ్డు ప్రమాదం






## -ముగ్గురి కూలీలు మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 9:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్లగా మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ ప్రాంతంలో సిమెంటు ట్యాంకర్ ని, లారీని, డీసీఎం లారీ ఎదురుపడి ఢీకొట్టడంతో, డీసీఎం లో ఉన్న ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారంతా బీహార్ కు చెందిన కూలీలుగా గుర్తించారు. మృతి చెందిన వారిలో బీరు బాయ్, సంతోష్, సూరజ్ ఉన్నారు. సుజిత్ కుమార్, కిషన్, సికిందర్ లు తీవ్రంగా గాయపడ్డారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి వస్తున్న సిమెంట్ మిక్షర్ లారీని శంషాబాద్ నుండి గుంటూరు కి ఇటాలీయన్ మార్బుల్ తీసుకెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో మార్బుల్ లు మీద పడి కూలీ లు మృతి చెందగా, మిగిలిన వారు గాయపడ్డారు. సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, వన్ టౌన్ సీఐ నాగభూషణరావు పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

-విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు..
-హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు.



హుజురాబాద్ జనవరి 09 (తెలంగాణ పత్రిక)

రోడ్డుభద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుభద్రతా నిబంధనలను ఆచరణలో పెడితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ...రోడ్డు భద్రత పై అవగాహనకార్యక్రమం జాతీయ రోడ్డు భద్రతా మాసంలో పాదచారుల భద్రత కోసం, జెబ్రా క్రాసింగ్‌లను గుర్తించి, వాటిని ఉపయోగించాలని ప్రచారం చేయాలి.పాదచారుల బోర్డులు ఏర్పాటు చేసి, “ఆగి, చూసి, ఎడమ, కుడి, ఎడమ“ వంటి నియమాలు పాటించాలి; ఫుట్‌పాత్‌లు వాడాలి.సెల్ ఫోన్ వాడకం, హడావిడిని తగ్గించి, రాత్రిపూట లైట్ వాడాలి; డ్రైవర్లు పాదచారులను గౌరవించాలి. ప్రమాదాలు తగ్గించి, సురక్షితమైన రోడ్లను నిర్మించడంలో కీలకమని అవగాహన పాదచారుల కోసం అవగాహన కార్యక్రమాలు జెబ్రా క్రాసింగ్‌ల వినియోగం ఎల్లప్పుడూ జెబ్రా క్రాసింగ్‌లు లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించాలి లేకపోతే వాహనాలు లేనప్పుడు మాత్రమే రోడ్డు దాటాలి.“ఆగి, చూసి, ఎడమ, కుడి, ఎడమ“ సూత్రం: రోడ్డు దాటే ముందు ఎప్పుడూ ఎడమ, కుడి, మళ్ళీ ఎడమ వైపు చూసి, వాహనాలతో కంటి సంబంధం ఏర్పరచుకొని దాటాలి.ఫుట్‌పాత్‌ల ప్రాముఖ్యత ఫుట్‌పాత్‌లు ఉన్నచోట వాటిని వాడాలి. ఫుట్‌పాత్‌లు లేకపోతే రోడ్డుకు కుడివైపున నడవాలి.అవధానంతో ఉండటం: సెల్ ఫోన్ వాడటం, హడావిడిగా పరుగెత్తడం వంటివి చేయకూడదు. రాత్రివేళ జాగ్రత్తలు రాత్రిపూట లేదా తక్కువ వెలుతురు ఉన్న చోట లైట్ లేదా లేత రంగు దుస్తులు ధరించాలి.పిల్లలకు శిక్షణ 12 సంవత్సరాల లోపు పిల్లలకు పెద్దలు సహాయం చేయాలి, ట్రాఫిక్ నియమాలపై వారికి చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలి. డ్రైవర్ల కోసం అవగాహన జెబ్రా క్రాసింగ్‌లను గౌరవించండి జెబ్రా క్రాసింగ్‌ల వద్ద వేగాన్ని తగ్గించి, పాదచారులకు దారి ఇవ్వాలి.అవగాహన కల్పించడం డ్రైవర్లు మద్యం సేవించి నడపడం, టెక్స్టింగ్ చేయడం వంటివి చేయకూడదని అవగాహన కల్పించాలి. బోర్డుల ఏర్పాటు జీబ్రా క్రాసింగ్‌లను స్పష్టంగా గుర్తించాలి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ కోటేశ్వర్లు, రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్ , విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్వీ ఫంక్షన్ హాల్‌పై విచారణ: చెరువు ఆక్రమణ, పన్నుల ఎగవేతపై ఫిర్యాదు

భిక్కనూర్,జనవరి09 (తెలంగాణపత్రిక మండల ప్రతినిధి )




క్కనూరు మండల కేంద్రంలో గల ఎస్వీ ఫంక్షన్ హాల్ వివాదంపై శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి (ఋూూ) శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ జరిగింది.నిబంధనలకు విరుద్ధంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం జరిగిందని,ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది. వివాదం నేపథ్యంలోకి వెళితే భిక్కనూర్ గ్రామానికి చెందిన గంగల రవీందర్ అనే యువకుడు ఇటీవల జిల్లా ‘ప్రజావాణి‘లో ఈ ఫంక్షన్ హాల్‌పై లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఆయన తన ఫిర్యాదులో ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావించారు: చెరువు ఆక్రమణ జరిగింది అని సుమారు 2 ఎకరాల చెరువు శిఖం భూమిని ఆక్రమించి ఫంక్షన్ హాల్ నిర్మించారు. 2016లో నిర్మాణ సమయంలో సరైన పర్యవేక్షణ లేకపోవడం వలన ఇట్టి నిర్మాణం జరిగిందని తెలియజేశారు. ఇట్టి నిర్మాణం విషయంలో అనుమతుల ఉల్లంఘన జరిగింది అని అలాగే భవన నిర్మాణానికి సంబంధించి సరైన అనుమతులు లేవు అని వాటిని పూర్తిగా పరిశీలించాల్సిందిగా కోరడం జరిగింది.

**-పన్నుల ఎగవేత...**

ఏళ్లుగా పంచాయతీకి చెల్లించాల్సిన ఆస్తి పన్నులను సక్రమంగా చెల్లించడం లేదు అలా చేయడం వలన గ్రామపంచాయతీకి రావాల్సిన పనులు సరిగా రావడం లేదని వాణిజ్యపరంగా పన్నులు రాకపోతే గ్రామపంచాయతీలు పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించలేవని అది గ్రామాభివృద్ధికి ఒక గొడ్డలి పెట్టు లాంటిది అని వాపోయారు.

**-క్షేత్రస్థాయిలో విచారణ వచ్చిన జిల్లా అధికారులు**

శుక్రవారం విచారణ చేపట్టిన ఋూూ శ్రీనివాస్, స్థానిక మండల అధికారి రాజ్ కిరణ్ రెడ్డితో కలిసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ‘తెలంగాణ పత్రిక‘ రిపోర్టర్ వివరణ కోరగా ఋూూ పలు కీలక విషయాలు వెల్లడించారు. మొదటి అంశంలో భాగంగా ఆక్రమణల గూర్చి మాట్లాడుతూ చెరువు భూమి ఆక్రమణకు గురైందన్న అంశం తమ పరిధిలోకి రాదని,దీనిపై ఇరిగేషన్ శాఖ అధికారులు విచారణ జరపాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దానిపైన పూర్తి నివేదిక ఆ శాఖ పరిధిలోనిది అంటూ వారు విచారణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇక పన్నుల పెండింగ్ విషయానికి వస్తే ఫంక్షన్ హాల్‌కు సంబంధించి పన్నులు బకాయి ఉన్న మాట వాస్తవమేనని ఆయన ధృవీకరించారు.పూర్తి విషయాలు విచారణ చేసిన తర్వాత నివేదిక ఉన్నతాధికారులకు వేధిస్తామన్నారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతున్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని,విచారణా నివేదికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. తదుపరి చర్యలు లో భాగంగా కలెక్టర్ నుంచి వచ్చే ఆదేశాల మేరకు,ఫంక్షన్ హాల్ యాజమాన్యంపై తీసుకోవాల్సిన చర్యల గురించి పంచాయతీ కార్యదర్శికి దిశానిర్దేశం చేస్తామని విచారణ అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో,మండల పరిషత్ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యనిర్వణాధికారి మహేష్ గౌడ్, వార్డు సభ్యులు కర్రోళ్ల రాజు,గజ్జె వేణు,సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే పేద విద్యార్థులకు

## సేవ చేయాలని మంచి ఉద్దేశంతో

**-షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు టి. అఖిలేష్ రెడ్డి**



.సంగారెడ్డి జనవరి 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

అఖిలేష్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ చూపి జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ తీర్చు నాయక్ గారు ఆధ్వర్యంలో ఉలెన్ బ్లాంకెట్ పంపిణీ కార్యక్రమం సమీకృత బాలుర వసతి గృహం సంగారెడ్డి నందు శుక్రవారం నిర్వహించడం జరిగింది. నాయక్ గారు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు . పేద విద్యార్థులకు ఈ విధంగా సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. ఈ ఉలెన్ బ్లాంకెట్లను సత్య దివిస్ ఫార్మ సూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గడ్డపోతారం జనరల్ మేనేజర్ ఏ నాగేశ్వరరావు గారి సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి శంకర్ గారు వసతి గృహ సంక్షేమ అధికారులు, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన జేఏసీ



భిక్కనూర్, జనవరి 09 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూర్ గ్రామ పరిధిలో ప్రతిపాదిత ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గ్రామ జేఏసీ నాయకులు, గ్రామస్తులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు వల్ల వెలువడే వ్యర్థాల కారణంగా భూగర్భ జలాలు కలుషితమై, వ్యవసాయం దెబ్బతినడమే కాకుండా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని వారు ఆవేదన చెందారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని అనుమతులు ఇవ్వకూడదు. గ్రామస్తుల ఇష్టానికి వ్యతిరేకంగా ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పరాదు అని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే కంపెనీల కంటే, స్థానికులకు ఉపయోగపడే పరిశ్రమలకే ప్రాధాన్యత ఇవ్వాలి అని కోరారు. “మా ఊరు – మా ఆరోగ్యం“ అనే నినాదంతో ముందుకు సాగుతున్న గ్రామస్తులు, ప్రభుత్వం స్పందించి ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని రద్దు చేసే వరకు తమ పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఒకవేళ మొండిగా ముందుకు వెళ్తే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు,శ్రీరామ్ వెంకటేష్, రాజబాబు గౌడ్,అందే మహేందర్ రెడ్డి, ఉప్పరి రమేష్, పెద్ద బచ్చ గారి నరసింహారెడ్డి,అంబల్ల మల్లేశం, తునికి వేణు,బోడ నరేష్,గంగల రవీందర్,సరస్వతి ప్రభాకర్,ముచర్ల శ్రీనివాస్, నరపత్ సింగ్,అరిగే నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భిక్కనూర్ క్రీడాకారుడు లింబాద్రి హైదరాబాదులో సెంచరీ

భిక్కనూరు,జనవరి 09 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



ఇటీవల జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో భిక్కనూరు పట్టణానికి చెందిన క్రీడాకారుడు ఉప్పరి లింబాద్రి ఘన విజయావకాశాన్ని సొంతం చేసుకున్నాడు. హైదరాబాద్‌లో జరిగిన ఈ పోటీలో అతను అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో సెంచరీ సాధించి అందరి ప్రశంసలు అందుకున్నాడు.లింబాద్రి విజయవార్త తెలుసుకున్న వెంటనే భిక్కనూర్ గ్రామంలో సంతోష వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు మరియు క్రీడాభిమానులు అతని విజయాన్ని ప్రశంసిస్తు,గ్రామ క్రీడా మైదానంలో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతు, “క్రీడాకారులకు కావలసిన మౌలిక సదుపాయాలు గ్రామాల్లో అందుబాటులోకి వస్తే, భిక్కనూర్ వంటి ప్రాంతాల నుండి ఇంకొంతమంది మంచి ప్రతిభావంతులుగా ఎదుగుతారు” అని పేర్కొన్నాడు. ఆయన ప్రభుత్వాన్ని మరియు స్థానిక సంస్థలను గ్రామీణ క్రీడా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరాడు.భిక్కనూర్ యువతకు లింబాద్రి విజయంతో కొత్త ప్రేరణ లభించింది. గ్రామ యువకులు కూడా క్రీడా రంగంలో తమ ప్రతిభను నిరూపించేందుకు ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





తెలంగాణ పత్రిక జనవరి 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా మామిళ్లగూడెంలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. బొమ్మల కొలువు, ముగ్గుల పోటీలు, భోగిమంట, కోలాటాలు వంటి కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, పీపిటీ కోఆర్డినేటర్ గౌతమి, హై స్కూల్ డీన్ ఉమా, ప్రైమరీ ఇన్‌చార్జి రేణుక, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి గీతతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం: కిష్టాపూర్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం







తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 9

చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ మరియు మేధా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని కిష్టాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో భరోసానిచ్చింది.

**నిపుణులైన వైద్యులతో పరీక్షలు**

ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ మగ్గిడి తిరుపతి, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గోవర్ధన్ రెడ్డి ( ఎం బి బి ఎస్ , డి సి హెచ్) నేతృత్వంలో ఈ శిబిరం కొనసాగింది. డాక్టర్ గోవర్ధన్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు క్షుణ్ణంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే పరిశుభ్రత, పౌష్టికాహారం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**అండగా నిలిచిన మేధా ఫౌండేషన్**

ఈ వైద్య శిబిరానికి మేధా ఫౌండేషన్ సంస్థ పూర్తి ప్రోత్సాహాన్ని అందించింది. ప్రాజెక్ట్ మేనేజర్ జిషణ్ రాయ్, సీనియర్ కోఆర్డినేటర్ పి. అజయ్ కుమార్ సహకారంతో ఈ శిబిరం విజయవంతమైందని ఆదిత్య హాస్పిటల్ నిర్వాహకులు మగ్గిడి తిరుపతి తెలిపారు. విద్యార్థుల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలకు అనుమతించిన పాఠశాల హెడ్మాస్టర్ గుండా రాజన్న, సీనియర్ ఉపాధ్యాయులు ధముక కమలాకర్, జడి మురళి, ఏ. గోవర్ధన్ మరియు ఉపాధ్యాయ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**ఘనంగా సత్కారం**

వైద్య సేవలందించిన డాక్టర్ గోవర్ధన్ రెడ్డిని మరియు హాస్పిటల్ యాజమాన్యం మగ్గిడి తిరుపతిని పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సత్కరించింది. విద్యార్థుల కోసం ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని హెడ్మాస్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య హాస్పిటల్ సిబ్బందితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



దేవరుప్పుల, 29 తెలంగాణ పత్రిక):

మండల పారాలి ఈగల్ వాలంటీర్ రాపాక శ్రీశైలం ఆధ్వర్యంలో శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఆవరణలో తహసిల్దార్ అహ్మద్, ఎస్సై సృజన్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాపాక శ్రీశైలం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ రహదారి భద్రత అనేది అందరి సమాజిగా భాద్యతగా గుర్తించి, ఓవర్ స్పీడ్ తో ప్రయాణం చేసి ప్రాణాలు తీసుకోవద్దన్నారు. ముఖ్యంగా యువకులు దీన్ని ఆచరణ లో ఉంచుకోవాల న్నారు. ఆ తర్వాత సృజన కుమార్ మాట్లాడుతూ రోడ్ నియమ నిబంధనలు పాటిస్తూ ఎవరికీ ఆటంకం కలగకుండా ప్రయాణం చేసి గమ్యానికి చేరుకోవాలని సూచించారు. ఫోర్ వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ లు తప్పకుండా పెట్టుకోవాలన్నారు. బైక్ నడిపేవారు హెల్మెట్ హెల్మెంట్ ధరించాలన్నారు. ఈ సందర్భంగా మేడ సురేష్ మహాజన్, ఇనుముల నాగరాజు, శ్రీశైలం మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని కఠిన నియమ నిబంధనలు ప్రవేశ పెట్టిన అందరిలో సామాజిక మార్పు వచ్చిన రోజే ప్రమాదాలు తగ్గుతాయన్నారు.

## మెదక్ మునిసిపాలిటీ ఎన్నికల సిత్రం

**-నేతల్లో దిగులు - రిజర్వేషన్లతో అవిరి కానున్న ఆశలు**
**-ఒకే వార్డ్లో ఒకే పార్టీనుండి పోటి చేయడనికి పోటిపడుతున్నా లీడర్లు**
**-అధికారంలో ఉన్నా పార్టీ లోనె ఎక్కువ సంఖ్యలో ఆశావహులు**
**-అన్నీ వార్డులో సీనియర్ నాయకులకంటె జూనియర్ నాయకులదే హవా**
**-ఎన్నికలు దగ్గరకొస్తున్న సమయంలో నేతల పాట్లు**

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 09 జనవరి




మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమౌతున్న వేళ ఎన్నికలలో పోటీ చేయదలచిన ముఖ్య నాయకులకు రిజర్వేషన్ల దిగులు పట్టుకుంది.గత సంవత్సరంలో మునిసిపాలిటీ కార్యవర్గం రద్దు అయినాక మెదక్ మునిసిపాలిటీ లో కౌన్సిలర్ లు గా పోటీ చేయదలచిన వివిధ పార్టీల నాయకులు వారి వారి వార్డులల్లో వారు మరల మునిసిపల్ ఎన్నికలలో పోటి చెద్దమనే అలోచన తో ఉన్నారు.2014 లో మెదక్ మునిసిపాలిటీ 27 వార్డులుండగ పట్టణ జనాభ దృష్టి 2019 మున్సిపల్ ఎన్నికలలో మ రో 5 వార్డులు పెరిగి 32 అయ్యినాయి అప్పుడు మెదక్ మున్సిపాలిటీలోని వార్డులలో జనాభ లెక్కల ప్రకారం రిజర్వేషన్ 32 వార్డ్ లకు గాను 4 వార్డ్ లు ఎస్సి 1 వార్డ్ ఎస్టీ మిగత వార్డ్ లు జనరల్,జనరల్ వుమెన్ బిసి వుమె న బిసి జనరల్ వస్తాయి. గతము లో ఎన్ని ఎళ్ళుగా ఒకే వార్డ్ ను పట్టుకొనీ అధే వార్డ్ పై ఆశ పెట్టుకోని ఎన్నికలకు వెళ్ళేవారి కి పెద్ద షాక్ తలూగనున్నదని తేలుస్తుంది. ఇప్పటికే ఆయా వార్డు లలో పోటీచేయగోరే అన్నీ పార్టీల నుండి అభ్యర్థులు వారి వారి వార్డు లలో తమను ఎన్నికలలలో గెలిపిస్తె ఆయా వార్డ్ లలో అభివృద్ధి పనులు చెస్తామని చెప్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉండగా రిజర్వేషన్ల వల్ల సీనియర్ కౌన్సిలర్ల పరిస్తితి ఆగమ్యగోచరంగా మారింధి. అన్నీ వార్డులో పార్టీల నుండి పోటి చేయడానికి టికెట్లు అశించే వారి తోటే ఒకా తలనొప్పిగా మారితే రిజర్వేషన్ల వల్ల వార్డే మారే పరిస్తితి వచ్చి మారో తలనొప్పి గా మారి మూలిగే నక్క పై తాటి పండు పడ్డట్టు అయిందని అనుకుంటున్నారు.

# చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే.. రేపటి భవిష్యత్ తరాలకు పునాదులు

**-హుజురాబాద్ ప్రాజెక్ట్ ఎ సిడిపిఓ ప్రవళిక.**

**వీణవంక ప్రతినిధి, జనవరి 9 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శుక్రవారసభను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఏ సి డి పి ఓ ప్రవళిక ముఖ్యతిథిగా హాజరయ్యారు. శుక్రవార సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మహిళల, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారమైన గుడ్లు, పాలు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని, చిన్నారులకు కురుకూరేలు, నాణ్యమైన ప్రమాణాలతో కూడిన బాలామృతంను ప్రతి అంగన్వాడి కేంద్రంలోని లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని, అంతేకాక బాలింతలకు, గర్భిణీలకు శుక్రవార సభ ద్వారా ఆరోగ్యంలో ఏర్పడే సమస్యలపై, రక్తహీనత లాంటి జబ్బుల పై అవగాహన కలిగిస్తూ, ఆరోగ్యాన్ని ఇలా రక్షించాలనే అంశంపై సమావేశ నిర్వహిస్తూ, ఆకుకూరలు తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం జరుగుతుందని, ప్రతి మహిళ గర్భిణీ సమయంలో తగిన మోతాదులో పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే, తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని, లేదంటే అనారోగ్య సమస్యలతో బలహీనంగా జన్మిస్తారని, బాలింతలు పలు సమస్యలు ఎదుర్కొంటారని, పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని, ఆ పాలే బిడ్డకు శ్రీరామరక్ష అని, అపోహాలు నమ్మవద్దని, పుట్టిన బిడ్డకు వెంటనే చను పాలు పట్టించాలని, అప్పుడే బిడ్డ ఆరోగ్యవంతంగా పెరుగుతాడని, పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే.. భవిష్యత్ తరాలకు పునాదులని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాడగోని తిరుపతి, గ్రామ కార్యదర్శి నరేష్,వీణవంక సెక్టార్ సూపర్వైజర్ పద్మ, పోషన్ ట్రాకర్ ఇన్స్పెక్టర్ నాగరాజు,అంగన్వాడి టీచర్ స్వర్ణ రాణి, వివో అధ్యక్షురాలు జ్యోతి,ఆయా సుమలత లబ్ధిదారులు, ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ఆగ్రంపహాడ్‌లో సమ్మక్కసారలమ్మ జాతర ఏర్పాట్లపై పర్యవేక్షణ

**- పార్కింగ్, దర్శన ప్రాంతాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించిన**
**-ఎసిపి సతీష్ బాబు**

**ఆత్మకూర్: జనవరి 09, (తెలంగాణ పత్రిక):**

మిని మేడారంగా ప్రసిద్ధిచెందిన సమ్మక్కసారలమ్మ జాతరను పురస్కరించుకుని ఆగ్రంపహాడ్‌లో చేపట్టిన ఏర్పాట్లను పర్కాల ఏసీపీ , సతీష్ బాబు ఆత్మకూర్ సిఐ సంతోష్ తో కలిసి గురువారం విస్తృతంగా పరిశీలించారు. జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనే ఉద్దేశంతో ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర ప్రాంగణంలోని పార్కింగ్ స్థలాలు, దర్శన ప్రాంతాలు, కమాండ్ కంట్రోల్ రూమ్, పోలీసు సిబ్బంది నివాస ఏర్పాట్లు, చెక్ పోస్టులు, బస్‌స్టాండ్‌తో పాటు ట్రాఫిక్ నియంత్రణకు చేపట్టిన చర్యలను అధికారులు పరిశీలించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు అవసరమైన భద్రతా చర్యలు, జనసందోహ నియంత్రణ, అత్యవసర సేవల అందుబాటు అంశాలపై అధికారులతో చర్చించారు.జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో అదనపు భద్రతా చర్యలు చేపట్టాలని ఏసీపీ అధికారులకు సూచించారు. భక్తులకు శాంతియుత వాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ సంతోష్ సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# జాతీయ వినియోగదారుల దినోత్సవం

**- విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

**ఆత్మకూర్ : జనవరి 09, (తెలంగాణ పత్రిక):**

జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం మండల అధ్యక్షులు సముద్రాల విజేందర్ అధ్యక్షతన జరిగినసమావేశంలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఇటీవల. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వినియోగదారుల హక్కులు విధుల అంశం పైన విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనపరిచి మొదటి బహుమతిని భూక్య రామ్ చరణ్ అందుకున్నారు. ద్వితీయ బహుమతిని పరికరాల సాయి ప్రియ ఎంపీగా కాగా విజేతలకు సముద్రా విజేందర్, కళాశాల ప్రిన్సిపల్ కవిత లు ప్రశంసా పత్రం తో పాటు గోల్డ్ సిల్వర్ మెడల్స్ ని అందజేశారు. అనంతరం కళాశాలలో వరంగల్ వాయిస్ వార్షిక క్యాలెండర్ ని కళాశాల ప్రిన్సిపల్ కవిత అధ్యాపకుల బృందం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల హిందీ అధ్యాపకులు శ్రీ ఎం.డి. జానీ పాషా స్టాప్ సెక్రెటరీ రమాదేవ కామర్స్ అధ్యాపకులు కనకయ్య లైబ్రేరియన్ దిలీప్ , తెలుగు అధ్యాపకులు కర్ణాకర్ రెడ్డి ఆంగ్ల భాష అధ్యాపకులు ఐలయ్య ,సివిక్స్ అధ్యాపకులు విజయ మోహన్ మల్లయ్య మల్లికార్జున , రాజుశ్రీనివాస, రాంప్రసాద్ షమీం విద్యార్థులు పాల్గొన్నారు.



# పోలీస్ తనిఖీల్లో నిషేధిత గుట్కా, అంబర్ స్వాధీనం

**- రూ.21 వేల విలువైన నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత ,ఇద్దరి అరెస్ట్**
**- సిఐ సంతోష్**

**ఆత్మకూరు: జనవరి 09, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుడెపాడ్ సెంటర్‌లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు నిషేధిత గుట్కా, అంబర్ పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ అరెస్టు చేసినట్లు సంతోష్ తెలిపారు .శనివారం ఆత్మకూరు ఎస్ఐ , సిబ్బంది వాహన తనిఖీలు చేపడుతుండగా, ఎరుపు రంగు స్కూటీపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి తనిఖీ లేకుండా వెనక్కి మళ్లి పారిపోయేందుకు యత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే స్కూటీని ఆపి తనిఖీ చేయగా, అందులో నాలుగు బ్యాగుల్లో నిషేధిత అంబర్, గుట్కా పొగాకు ఉత్పత్తులు లభ్యమయ్యాయి.విచారణలో నిందితులు కుదరబాద్ చెందిన నారాల గోవింద్, అప్సరాబేగం,లుగా వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన అంబర్, గుట్కా ఉత్పత్తులను మేడారం ప్రాంతానికి విక్రయించేందుకు తరలిస్తున్నట్లు వారు అంగీకరించారు. స్వాధీనం చేసుకున్న పొగాకు ఉత్పత్తుల విలువ సుమారు రూ.21,000 ఉంటుందని పోలీసులు తెలిపారు.
ఈ సందర్భంగా మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం, ఒప్పంద పంచనామాలు నిర్వహించి, నిందితులను అరెస్ట్ చేసి, నిషేధిత పొగాకు ఉత్పత్తులతో పాటు స్కూటీని కూడా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, తదుపరి చర్యలు చట్టప్రకారం కొనసాగుతున్నట్లు ఆత్మకూరు సిఐ సంతోష్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కొరివిపల్లి గ్రామంలో మైనంపల్లి హనుమంతరావు 61 జన్మదిన వేడుకలు

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జనవరి 9 (తెలంగాణ పత్రిక)**

చిన్నశంకరంపేట మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తన సొంత గ్రామమైన చిన్న శంకరంపేట మండలం కోరిపల్లి తన స్వగ్రామంలో 61వ జన్మదిన వేడుకలు ఘనంగా శనివారం జరుపుకోనున్నారు. అయితే మెదక్ జిల్లాలో ఎమ్మెల్యేగా పనిచేసి మల్కాజిగిరి అసెంబ్లీ కి ఇక్కడి నుండి వెళ్లిపోయి గెలుపొందారు. ఇక్కడి అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నేడు జన్మదిన వేడుకలకు వేదిక ముస్తాబయింది. నేటి జన్మదిన వేడుకలకు చుట్టుపక్క గ్రామాల ప్రజలు హాజరవుతున్నట్లు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నట్లు తెలిపారు



# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సమీక్షా సమావేశం




**తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 9**

ది.09.01.2026-- శుక్రవారం-- గండుగులపల్లి గ్రామం లో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సమీక్షా సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి , శ్రీ తుమ్మల నాగేశ్వరావు మరియు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ....ఈ కార్యక్రమం లో భద్రాద్రి జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

# మాడ్గులపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన సర్పంచ్ లను పరామర్శ -సిద్ధార్థ



**మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి 9:(తెలంగాణ పత్రిక):-**

ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ చింతకాయల సైదులు, భీమనపల్లి-మద్దెల రామదాసు, బొమ్మకల్-నక్క వెంకటమ్మ సైదులు వారి ఇండ్ల దగ్గర కి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్ధ వెళ్లి స్వయంగా కలిసి ఓటమికి గల కారణాలను తెలుసుకొని రాజకీయంలో గెలుపు ఓటములు సహజమని ఓడినంత మాత్రాన క్రుంగిపోకూడదని వారికి ధైర్యాన్ని నింపారు. వారి వెంట పాలుట్ల బాబయ్య, యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి, మారుతి వెంకట రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన హరీశ్ రావు



**నంగునూరు, జనవరి 9(తెలంగాణ పత్రిక):**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలో మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు శుక్రవారం పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. నంగునూరు మండలం సిద్ధన్నపేట మాజీ సర్పంచి కత్తుల ఛత్రారెడ్డి బుధవారం మృతి చెందారు. దీంతో వారి ఇంటికి వెళ్లి ఛత్రారెడ్డి భార్య సులోచన, కుమారులు కత్తుల జనార్ధన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, కుమార్తెలు సరళ, సంధ్య, కోడళ్ళు మంజుల, శ్రీలత లను పరామర్శించి ధైర్యం చెప్పారు. సిద్దన్నపేటలో బీ ఆర్ ఎస్ యువజన నాయకుడు బండి ప్రశాంత్ నాయనమ్మ బండి ఎల్లవ్వ బుధవారం మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బండి ప్రశాంత్ తో పాటు, ఎల్లవ్వ కుమారులు బండి బాలయ్య, బండి శ్రీనివాస్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నంగునూరులో బీ ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు కొండిల్ల రాజు సోదరుడు మృతి చెందడంతో కొండిల్ల రాజుతో పాటు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



# ఇంటర్మీడియట్ బోర్డు సెక్రెటరీ కి వినతి పత్రం

**-ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 9**




మునుగోడు నియోజక వర్గంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలను ఏర్పాటు చేయాలనీ హైదరాబాదులో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య, కలిసి వినతి పత్రం అందజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ,మునుగోడు నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం అని మండలానికి ఒక ఇంటర్ కళశాల ఉంటే పేద విద్యార్థులు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని వీలైనంత తొందరగా ఆయా మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్ కళశాలల ను ఏర్పాటు చేయాలనీ కోరారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**చండూరు తెలంగాణ పత్రిక జనవరి 9**

చండూరు పట్టణ పద్మశాలి సంఘం క్యాలెండర్ ను శుక్రవారం స్థానిక శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ గుర్రం బిక్షమయ్య, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పులిపాటి ప్రసన్న, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, దేవాలయచైర్మన్ రావిరాల నగేష్, గంజి యాదగిరి, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పున్న ధర్మేందర్, రాపోలు సత్యనారాయణ,కర్నాటి మార్కండేయ,చెరిపెల్లి అంజయ్య,రావిరాల శ్రీను, కర్నాటి శ్రీనివాసులు, కర్నాటి శ్రీనివాసులు,చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం, గౌరవాధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు, సిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, చెరుపెల్లి కృష్ణ, మార్కండేయయువజన సంఘం అధ్యక్షులు గంజి గంగాధర్, ఆలయ పురోహితులు గుర్రం సత్యనారాయణ, చెరిపెల్లి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## సైదా పూర్ తాండ గ్రామ ఉప సర్పంచ్ మండల అధికారుల కి సన్మానం



**తెలంగాణ దినపత్రిక జనవరి.9 వర్ని మండలం:**

నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో సైదా పూర్ తాండ గ్రామ ఉప సర్పంచ్ రాకేష్ రాథోడ్ శుక్రవారం నూతన సంవత్సర సక్రాంతి పండుగ సందర్భంగా వర్ని మండల తాసిల్దార్ సాయిలు, ఎండిఓ.వెంకటేశ్వర్లు, ఎస్సై.వంశీ కృష్ణారెడ్డి లను, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కెఆర్5 న్యూస్ సీఈవో కిషన్ రాథోడ్ వార్డ్ మెంబర్ కైలాస్ యూత్ సోషల్ మీడియా కన్వీనర్ బి వినోద్ సైదుపూర్ మందిర కమిటీ ఉపాధ్యక్షులు జీవన్ యువకులు ఎన్ .భీమా రాథోడ్,ఎన్ ప్రేమ్, ప్రకాష్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికత్స శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ పెండ్యాల రాజు

**-లింగ నిర్ధారణ చేసిన కేవలం అడదూడలు పుట్టే వీర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**నర్సంపేట /దుగ్గొండి జనవరి 09 తెలంగాణ పత్రిక**





దుగ్గొండి మండలంలోని నాచినపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, నిర్వహించడం జరిగింది ఈ శిబిరంను ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ పెండ్యాల.రాజు ప్రారంబించారు ఈశిభిరంనకు స్థానిక పశు వైద్యాధికారిని డాక్టర్.ఎల్.శారద పీవీసి తోగర్రయి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నది, దీనిని రైతు సోదరులు ఉపయోగించుకోవాలని కోరారు పోషక విలువలు పెంచే పశుగ్రాసాలు, మినరల్ మిక్సర్ ను తమ పశువులకు పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్.సోమశేఖర్ పీవీసి దుగ్గొండి, డాక్టర్.బి.బాలాజీ పీవీ సి తిమ్మంపేట శిబిరంలోకి వచ్చిన పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు మొత్తం 74పశువులు రాగా 31ఎదుకు రాని 30 దూడలకు నట్టల నివారణ మందులు,7 చుడి నిర్ధారణ 6 గర్భకోశ వ్యాధులకు 2 కృత్రిమ గర్భధారణ తదితర చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది శిబిరానికి ఉపసర్పచ్.ఎన్.కట్టయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ యం.డి.జహంగీర్, గోపాలమిత్రులు, కే.రాజ్ కుమార్, కళ్లేపు.ప్రసాద్.ఎండి.అక్బర్ ఈ.కుమారస్వామి.బి.మధుకర్, సిహెచ్ ప్రసాద్, వార్డుమేంబర్లు,గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# క్రీడలతోనే మానసికోల్లాసం

**– ప్రింట్ – ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రారంభమైన క్రికెట్ టోర్నీ**

**ముధోల్:జనవరి09(తెలంగాణ పత్రిక):**





క్రీడలతోనే మానసికోల్లాసం కలుగు తుందని పలువురు నాయకులు అన్నారు. ముధోల్ నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో క్రికెట్ టోర్న మెంట్ ను ముధోల్ సర్పంచ్ షబానా ఎజాజోద్దీన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షఫీ ఉల్లాఖాన్, చాతరాజు దుర్గాప్రసాద్, టాస్ ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా వారుమాట్లాడుతు... క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గెలుపోటములు సహజమని, గెలిచిన వారు ఓడిన వాళ్ల పోరాట పటిమను మెచ్చుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో ఆటలు ఆడితే నైపుణ్య సామర్థ్యం పెరుగుతోందన్నారు. ఆటలు ఆడేటప్పుడు చైతన్యం, ఉత్తేజం ఉంటుందని అన్నారు. ప్రారంభ మ్యాచ్ లో యూ పీ వారియర్స్ (బైంసా) వర్సెస్ రభీంద్ర పాఠశాల(ముధోల్) జట్లు పోటీ పడగా భైంసా జట్టు బోణి కొట్టింది. రెండవ మ్యాచ్ లో సర్కిల్ స్ట్రక్ వర్సెస్ ముధోల్ బట్టి గల్లి జట్లు పోటీపడగా సర్కిల్ స్ట్రక్ విజయం సాధిం చింది. ఈ మ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సీస్, బీజేపీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోరి పోతన్న,రావుల గంగారెడ్డి , కోరి పోతన్న,నాయకులు తాటివార్ రమేష్, గడ్డం సుభాష్, ధర్మ పూరి శ్రీనివాస్, జీవన్,మోహన్ యాదవ్, బత్తీనోళ్ళ సాయి నాథ్, మద్దిమ్ , ఖలీద్ పటేల్,షమీమ్, ఇమ్రాన్ ఖాన్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప ఇరుముడి మహోత్సవ కార్యక్రమం

**-ముఖ్య అతిథిగా హాజరైన బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్**

**పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 9.**





పోతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ఆవరణలో అయ్యప్ప సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణ స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ హాజరయ్యారు ఈ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆయన. మాట్లాడుతూ..... ఇరుముడి అయ్యప్ప మాలధారణ ధరించిన స్వాములందరూ భక్తిశ్రద్ధలతో నియమ నిష్టాలతో ఇరుముడి కట్టుకొని శబరిమల ఆలయానికి వెళ్తారని ఆయన అన్నారు. ముందుగా అయ్యప్ప మాలదరణ ధరించిన స్వాములు వారి తల్లిదండ్రులకు పాద పూజ చేసి ప్రసాదం తీసుకొని శబరి మాల ఆలయానికి వెళ్లడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల సేవ చేయడం దైవం కంటే గొప్ప అని అన్నారు.పోతంగల్ గ్రామం లోని భక్తులు ఇంతింత మరింత ఆధ్యాత్మికంగా దైవ మార్గంలో భక్తి మార్గంలో నడుచుకోవడం జరుగుతుందన్నారు. యువత స్త్రీలు పురుషులు భగవద్గీత గ్రంధాన్ని చదవాలన్నారు. తల్లిదండ్రులకు సేవ చేయడం వల్ల వారి పుణ్యఫలం మన పిల్లలకు లభిస్తుందన్నారు . తల్లిదండ్రులు పిల్లలకు భక్తి మార్గంలో నడుచుకోవాలంటూ చెప్తూ వారితో పలు విషయాలను అనుభవాలను వారితో పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మూలాధారణ స్వాములు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం**

కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ మైనారిటీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం శుభపరిణాయమని కల్వకుర్తి ఉద్యోగులకు ఏ సమస్య వచ్చిన ఎప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్,కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, విజయ్ కుమార్ రెడ్డి, మహిళ నాయకురాలు రేష్మ నజ్మీన్,మాజీ కౌన్సిలర్ ఎజాస్, సోఫీ,మైనార్టీ ఎంప్లాయిస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాదర్, ఉద్యోగుల సంఘం నాయకులు ఎండి కరీం, అబ్దుల్, దేవి ప్రసాద్,ఎండి బర్కతుల్లా, ఖదీర్ ,సయ్యద్ అలీ, ఫయాజ్, పడకండి వెంకటేష్,మైనారిటీ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతు మేళా లో పాల్గొన్న తాటి

**-పెద్దవాగు ప్రాజెక్ట్ పనులు వెంటనే చెప్పటాలి మాజీ ఎమ్మెల్యే**




**అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 9, తెలంగాణ పత్రిక.**

అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేసిన రైతు మేళా లో అధికారుల ఆహ్వానం మేరకు పాల్గొన్న బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన ఆధునిక వ్యవసాయ యాంత్రికరణ ఎగ్జిబిషన్ తిలకించారు..ఈ సందర్భంగా తాటి మాట్లాడుతు వివిధ రకాల ట్రాక్టర్లు, సాగు పరికరాలను సబ్సిడీ ద్వారా రైతులు వినియోగించుకని పంట ఉత్పదకతను మెరుపు పరుచుకోవాలి అని అన్నారు.. అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి పెద్ద వాగు ప్రాజెక్టు కొట్టుకుపోయి గత రెండు సంవత్సరాల అవుతుంది, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు..కానుక పెద్దవాగు ప్రాజెక్టు కరకట్ట పనులు తక్షణమే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు...

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి 9

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు రోడ్డు భద్రతా మాసం సందర్భంగా గురువారం కోహిర్ మండలం కవేలి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోహిర్ ఎస్ఐ నరేష్ పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్య డ్రైవింగ్ అధిక వేగంతో నడపడం హెల్మెట్ సీట్ బెల్ట్ వాడకపోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని సూచించారు డెక్కన్ టోల్







ప్లాజా సేఫ్టీ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ రోడ్డు మీద నడిచేటప్పుడు తీసుకో వాల్సిన జాగ్రత్తలు పాదచారులు పాటించాల్సిన నియమాలు జీబ్రా క్రాసింగ్ వినియోగం రాత్రివేళల్లో రిఫ్లెక్టర్ల ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు రోడ్డు భద్రతపై విద్యార్థులు నేర్చుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు తెలియజేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులపై నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమం తప్పదు

-అక్రిడిటేషన్ కార్డుల కోతపై ఆగ్రహం..
-త్వరలో పోరాట కార్యాచరణకు సిద్ధం కావాలి
-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 09 :

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ TUWJ`H` కుత్బుల్లాపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సూరారం వి.ఐ.పి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అక్రిడిటేషన్ కార్డుల కోత, కొత్త జీవోలతో జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్రాంతి అనంతరం ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశం



అనంతరం TUWJ`H`143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులు: సింగిరెడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షులు: మాదగారి సుగ్రీవుడు (సీనియర్ జర్నలిస్టు ప్రజాజ్వాల ఎడిటర్) ప్రధాన కార్యదర్శి, నాలేటి మాధవరెడ్డి, కోశాధికారిగా, ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు, మహేందర్ రెడ్డి, బాన్సువాడ వెంకటేష్, కోడ శ్రీనివాస్, కళ్యాణ్ లు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా, సాయి జుట్టు, ప్రమోద్, సూర్య చందర్, ప్రసాద్ కార్యవర్గ సభ్యులుగా, యాకూబ్, పాండురంగ, బిక్షపతి, పీట్ల శివకుమార్ లు ఎన్నికయ్యారు. కార్యనిర్వాహక కార్యదర్శులుగా, పెంటయ్య, సందీప్, పలనాటి శివకుమార్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా



అధ్యక్షులు కోలా వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, మాజీ అధ్యక్షులు అమరేందర్, రాష్ట్ర నాయకులు ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, రవిచంద్ర, శివాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ముందు గుంతలు పూడ్చివేత

-అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరిగి భాను ప్రత్యేక చొరవతో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 9

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం గుంతలు పడి రెండు సంవత్సరాలు గడిచింది ఇక్కడ అంబేద్కర్ జయంతి వర్ధంతి తో పాటు అధికారిక కార్యక్రమాలు చేసుకోవడానికి అసౌకర్యంగా ఉండడంతో ఇట్టి విషయాన్ని అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరిగి భాను దృష్టికి తీసుకెళ్లగా



తక్షణమే స్పందించి కొంతమంది స్థానిక కాంట్రాక్టర్లతో మాట్లాడి వారి సహాయంతో ఈరోజు అంబేద్కర్ దగ్గర చుట్టూ ఉన్న గుంతలను కంక్రిట్ సిమెంట్ తో సీసీ పోయడం జరిగింది గుంతలు పూడ్చడానికి సహకరించిన కంటాక్టర్ల తోపాటు మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సగౌడ్ స్థానిక వార్డ్ మెంబర్ అక్కపెల్లి లత బాలయ్య లకు అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్ దళిత సామాజిక నాయకులు శనిగరపు నరేష్ వర్మ నాయకులు మల్యాల రాజ్ వీర్, ఎర్రోళ్ల శ్రీహరి,ఇరిగి సందీప్, బంధమీద దేవయ్య, గొల్లపల్లి స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## బోమ్మకల్లు గ్రామాన్ని పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్దుతా

-సర్పంచ్ కల్పన కిరణ్

మాద్గులపల్లి/నల్గొండ/జనవరి 9:(తెలంగాణ పత్రిక):-

మాదుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో గ్రామ సర్పంచిగా ఎన్నికైన బొమ్మకంటి కల్పనా కిరణ్ గ్రామ మొత్తం తిరిగి ఎక్కడ ఎలాంటి చెత్త ఉన్నా ఎత్తివేయాలని ఉద్దేశంతో క్లీన్ అండ్ గ్రీన్ గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామంలో ప్రతి గల్లీలలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ తీసుకొని గ్రామ సేవకులతో వెళ్ళి మొత్తం చెత్త చెదారం లేకుండా ఎత్తిపోయడం ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించడం జరుగుతుంది. ఇది



దోమల సీజన్ కావడం వలన అనేక విష జ్వరాల బారిన పడకుండా చెత్తని ఎత్తిపోయడం, కాకుండా మురికి కాలువలో మరిగి ఉన్న చెత్తను తీయడం వలన దోమలు లేకుండా చేసి, శానిటేషన్ చేయాలని ఆలోచనతో పనిచేస్తున్నారు. గ్రామం ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు ఉన్న, ఎక్కడ చెత్త చెదారం కనిపించిన తమ దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు. ప్రతిరోజు సర్పంచ్ గ్రామంలో తిరిగి చేస్తున్న పనులని చూసి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రవాణా మాసోత్సవాలు లో-డిటిఓ జగదీష్, ఆర్టిఏ బోర్డు గజ్జెల్లి వెంకన్న , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత






- రవాణా మాస ఉత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ

తెలంగాణ పత్రిక జనవరి 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా మాసోత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయం నుండి పాదయాత్రగా వెళ్తూ వాహనదారులకు నినాదాలు ఇస్తూ ప్రజలకు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు పెట్టుకోవాలని ,మైనర్లకి వాహనాలు ఇవ్వరాదని, అతివేగంగా వాహనాలు నడప రాదని ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆర్టిఏ ఏవో సుధాకర్ ,స్టాఫ్ సీనియర్ అసిస్టెంట్ రత్నరాజు, సీతారాములు , విజయలక్ష్మి , కానిస్టేబుల్ రమేష్ , సరిత , ప్రసన్న, నీచాలా ,ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు జిల్లా ఉపేందర్ , కార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నాయకులు మస్తాన్, మధు , ట్రాక్టర్స్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు రాందాస్, ఆటో యూనియన్ నాయకులు లక్ష్మణ్ ,ఉపేందర్, భాస్కర్ నాయకులు పాల్గొన్నారు .

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

-ఈ నెల 11 న ఉమ్మడి జిల్లా సదస్సు
-బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



నర్సంపేట జనవరి 09 తెలంగాణ పత్రిక

కార్మిక వర్గానికి గుదిబండగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. శుక్రవారం రోజు బి ఆర్ టి యు జిల్లా కార్యవర్గ సమావేశం హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ అధ్యక్షతన గ్రీన్ రిసార్ట్ లో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గోనె యువరాజు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా 42 రకాల కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులుగా తీసుకోవచ్చి పార్లమెంట్లో బిల్లు పెట్టడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని దేశవ్యాప్తంగా ఉన్న భారత కార్మిక వర్గం సంఘటితమై ఆందోళన పోరాటాలు చేస్తున్నాయని అందులో భాగమే తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉమ్మడి జిల్లాల వారిగా రౌండ్ టేబుల్ సమావేశాలు జిల్లా సదస్సులు నిర్వహించి కార్మిక వర్గాన్ని చైతన్య పరుస్తున్నామని ఈనెల 11న హన్మకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును ఏర్పాటు చేస్తున్నామని పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాలకు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లలిత, సంధ్య మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుల రాజు హమాలి యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ నాయకులు అన్నం రాజు గాండ్ల రాముల యారా చంద్రమౌళి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## హైవేపై రోడ్డు భద్రత చర్యలు పరిశీలించిన ఎస్పీ నరసింహ ఐపిఎస్

-పండుగ ప్రయాణం విషాదం కావద్దు
-సూర్యాపేట జిల్లా కె.నరసింహ ఐపిఎస్



కోదాడ : జనవరి 09(తెలంగాణ పత్రిక)

సంక్రాంతి పండుగ జాతీయ రహదారి 65 పై అధిక వాహనాల రద్దీ ఉంటుంది దీని దృష్ట జాతీయ రహదారి 65 రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ శుక్రవారం స్థానిక డిఎస్పి శ్రీనివాసరెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గోపాల్ రెడ్డి లతో కలిసి జాతీయ రహదారి 65పై కోమరబంద వై జంక్షన్ వద్ద తీసుకున్న రోడ్డు భద్రత చర్యలను, రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాహనాలు నిలిచిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత జాతీయ రహదారుల అధికారులతో కలిసి అవసరమైన చోట భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు.వాహనదారులకు తెలిసేలా డైరెక్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఎక్కడ కూడా ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. వాహనదారులు వేగాన్ని నియంత్రించుకోవాలని నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు, పండగ ప్రయాణం విషాదం కారాదని అన్నారు.

## గ్రామ మురికి కాలువలను పరిశుభ్రం చేయిస్తున్న సర్పంచ్

-శంషుద్దీన్పూర్ సర్పంచ్ నరేష్ కుమార్

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్:జనవరి 9:న్యూస్ :-

గ్రామ పరిశుభ్రంలో భాగంగా పుడుకుపోయిన మురికి కాలువలను గ్రామ పంచాయితీ కార్మికులతో దగ్గరుండి శుభ్రం చేయించిన సర్పంచ్ నరేష్ కుమార్



తెలంగాణ పత్రిక



## దాతృత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య



వీణవంక ప్రతినిధి, జనవరి 9 (తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గట్టు లక్ష్మి అనారోగ్యం తో మరణించగా, విషయం తెలుసుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి కుమార్తె కు 2000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెంట ఉప సర్పంచ్ ఉయ్యాల రాజు,గట్టు వీరస్వామి, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## షాడో డి ఇ ఒ లుగా వ్యవహరిస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి

-ఉత్తర్వులు లేకుండా ఎ పి ఒ గా కొనసాగుతున్న ఉపాధ్యాయుడిని పాఠశాలకు పంపించాలి

-ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

- డి టి ఎఫ్ జనగామ జిల్లా కమిటి

దేవరుప్పుల, జనవరి 9 (తెలంగాణ పత్రిక):

జిల్లా విద్యా కార్యాలయంపై వచ్చిన ఆరోపణలకు కారకలెవరో గుర్తించి, అసలైన షాడో డి ఇ ఒ గా వ్యవహరిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి షరీఫ్, ఇప్పరాంరెడ్డి డి ఈ ఓ కు విజ్ఞప్తి చేసారు.

జిల్లా విద్యా కార్యాలయంలో షాడో డి ఇ ఒ ల పెత్తనం అంటూ వచ్చిన ఆరోపణలపై విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా విద్యా వ్యవస్థపై వచ్చిన ఆరోపణల్లో నిజమెంతో నిగ్గు తేల్చాలన్నారు. తప్పుడు సమాచారమిస్తూ అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటేషన్ పొడిగింపు ఉత్తర్వులు లేకుండా 6 సంవత్సరాలుగా కీర్తి శ్రీధర్ అనే ఉపాధ్యాయుడు అక్రమంగా జిల్లా విద్యా కార్యాలయంలో ఎ పి ఒ గా కొనసాగుతున్నారన్నారని, అతడిని పాఠశాలకు పంపిస్తే తప్ప జిల్లా విద్యా కార్యాలయం బాగుపడదన్నారు. డిప్యూటేషన్ పొడిగింపు ఉత్తర్వులు లేకుండా కార్యాలయాల్లో కొనసాగుతున్న వారిని పాఠశాలకు పంపించాలని విడుదలైన పై అధికారుల ఉత్తర్వులను ప్రస్తుత జిల్లా విద్యాధికారిగా నున్న జాయింట్ కలెక్టర్ అమలు చేయాలన్నారు. గత డీఈవోల ముందు సాగిన తమ ఆటలు ప్రస్తుత డీఈవో ముందు సాగకపోవడం కార్యాలయంలోని కొందరికి మింగుడుపడడం లేదన్నారు. గత సంవత్సరం నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన ఉపాధ్యాయ సర్దుబాట్లు కొన్ని ఈ విద్యా సంవత్సరంలో కూడా కొనసాగుతున్నాయని, వాటిని రద్దుచేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయ సమస్యలను తెలుసుకోవాలన్నారు. జిల్లా విద్యా వ్యవస్థపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ఖాజాపూర్ లో డ్రై డే- ఫ్రైడే



మెదక్ జిల్లాచిన్నశంకరంపేట.జనవరి 9:-(తెలంగాణ పత్రిక )

గ్రామస్తుల ఆరోగ్యం పారిశుద్ధ్యమే ధ్యేయంగా చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో డ్రై డే-ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామ వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ నిలువ ఉన్న నీటిని తొలగించి పరిశుద్ధ పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ బాలస్వామి. ఉపసర్పంచ్ పెద్ద అక్బర్ మాట్లాడుతూ సీజన్ వ్యాధులు ప్రబలకుండా ఇల్లు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ వస్తువులను పంచాయతీ సిబ్బందికి అప్పగించాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధి మని గ్రామంలోని సమస్యలు ఒక్కొక్కటి నెరవేరుస్తానని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల స్వామి ఉప సర్పంచ్ పెద్ద అక్బర్, కుంట నరేష్, తీగుళ్ల బాలు, దేవేందర్, కిష్టారెడ్డి, షేక్ రెడ్డి, మంజుల, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు స్వప్న, దేవమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు

## గోదావరి జలాలుఆధునిక సాగుతో భద్రాద్రి జిల్లా వ్యవసాయంలో అగ్రగామి





-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-రాష్ట్ర ఇరిగేషన్ & సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి

-అశ్వరావుపేటలో రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం అభివృద్ధి కార్యక్రమాలకు ఘన శ్రీకారం

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి9, తెలంగాణ పత్రిక.

రైతుసంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రైతుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ & సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి లు స్పష్టం చేశారు. స్థానిక అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ఫుడ్ స్టాల్సు మంత్రులు సందర్శించారు. అనంతరం నిర్వహించిన రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళన సభ (రైతు మేళ)లో పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షత వహించగా,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఏ పిఓ బి. రాహుల్, జిల్లా స్థాయి ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పూజ్యులు ఎన్టీఆర్ దీవెనలతో అశ్వరావుపేటలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు కావడం చారిత్రాత్మకమని, గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సశ్యశ్యామలం చేయడం తన జీవిత కోరిక అని తెలిపారు. గత ప్రభుత్వంలో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌కు డీపీఆర్‌లో చోటు లేకపోయిందని, ప్రస్తుత ప్రభుత్వంలో కెనాల్స్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. నాల్గో పంప్ హౌస్ నిర్మాణంతో దమ్మపేట,అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు అందనున్నాయని వెల్లడించారు. ఆయిల్ పామ్ సాగులో కోకో, జాజి, వక్క, మిరియం వంటి అంతర పంటల సాగుతో రైతులకు అదనపు లాభాలు లభిస్తాయని చెప్పారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు ప్రభుత్వం పట్టుదలగా ఉందని, దీని ద్వారా రైతులకు మహర్దశ రానుందని పేర్కొన్నారు. సన్నకారు రైతులకు మేలు చేసేలా వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సంక్రాంతి నుంచి అమలు చేయనున్నట్లు తెలిపారు. 2047 నాటికి వ్యవసాయ రంగం ద్వారా 470 బిలియన్ డాలర్ల వాటా సాధించడమే తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యమని వివరించారు. సీతారామ ప్రాజెక్టును భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగం ఈ సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి నీరే ప్రాణమని,గోదావరి జలాలను చివరి ఎకరానికి చేరేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను నీటిపారుదల,వ్యవసాయం పరంగా దేశానికే ఆదర్శంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు . సీతారామ ప్రాజెక్టుతో పాటు అనుబంధ కాలువల నిర్మాణం ద్వారా రైతులకు శాశ్వత నీటి భరోసా కల్పిస్తామని తెలిపారు. సాగునీటి వసతులు పెరిగితేనే రైతుల ఆదాయం పెరుగుతుందని,అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖతో సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం ఈ సందర్భంగా అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి, బాలికల కోసం హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు, వ్యవసాయ యాంత్రీకరణ పథకం,జాతీయ సహజ వ్యవసాయ మిషన్‌ను అధికారికంగా ప్రారంభించారు. అలాగే భూసార పరీక్షలు, మొక్కల విశ్లేషణకు ఉపయోగపడే ఆధునిక ప్రయోగశాలను ప్రారంభించి, సహజ వ్యవసాయం, ఆధునిక సాంకేతికత, ఖర్చులు తగ్గించి ఉత్పాదకత పెంచుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. జారె ఆదినారాయణ వ్యాఖ్యలు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ "రైతుసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. రైతుల ఆదాయం పెరిగేలా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నాం. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలను రైతులకు ఉపయోగపడే కేంద్రంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రులు నేరుగా విని, వారి సూచనలపై స్పందిస్తూ ప్రభుత్వ పథకాలపై స్పష్టత కల్పించారు. ఈ రైతు మేళా రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.

## గ్రామీణ యువత క్రీడల్లోరాణించాలి కలెక్టర్

-ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా

-సీఎం కప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై విస్తృత ప్రచారం చేయాలి కలెక్టర్

-సి.యం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్,

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 జనవరి

గ్రామీణ యువత పల్లె స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు ముఖ్యమంత్రి కప్ (సి.యం కప్) టార్చ్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య,యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తో కలిసి టార్చిని వెలిగించి జెండా ఊపి ప్రారంభించారు. సీఎం కప్ ర్యాలీ పటిష్టంగా నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ, సి.యం కప్ టార్చ్ ర్యాలీ ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేలా ప్రోత్సహించడమేనని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీఎం కప్ క్రీడా కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టామన్నారు . ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తెలంగాణకు సంబంధించి స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించే దిశగా ముందుకు. పోతుందని గుర్తు చేశారు. పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వం తో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు. అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయి ఛాంపియన్లు గా ఎదుగొచ్చని అన్నారు. సి.యం కప్ ద్వారా ప్రభుత్వం



యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి సాధన చేసి, జిల్లా లోనే కాక జాతీయ, అంతర్జాతీయ వేదికలపై కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, క్రీడాకారులు, ఎన్.సి.సి క్యాడెట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు వరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, వ్యాయావ ఉపాధ్యాయులు, క్రీడాకారులు క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు .

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్

సంగారెడ్డి జనవరి 09 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా లో సైబర్ మేరాలను అరికట్టేందుకు సైబర్ జా గురు కథ దివాస్'నువ్వు భాగంగా ఆరు వారాలపాటు ప్రతీక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయాలని లేదా వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలను నమ్మరాదని ఇలాంటి వారైనా జాగ్రత్తగా ఉండి ఫోన్ మెసేజ్లు గాని అందుబాటులో లేని నంబర్లు వచ్చిన వాటిని లేపరాదని తెలియజేశారు. ఓటీపీలతో మోసాలు కూడా జరుగుతున్నాయి కాబట్టి సైబర్ మేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పి తెలిపారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001.

# కేజీబీవీలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలి

**-మెదక్ ఆర్డిఓ రమాదేవి**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 జనవరి

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే ప్రధాన అంశం మెదక్ ఆర్డిఓ రమాదేవి. ుక్రవారం రామాయంపేట కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని ఆది ఓ రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం కస్తూరిబా గాంధీ విద్యాలయాలను సంక్రాంతి సెలవుల వారం రోజులలో క్లీన్ అండ్ గ్రీన్ పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టాల్సిన చర్యలు, మెరుగైన వసతులు కల్పించడానికి తదితర అంశాలపై పరిశీలించడం జరిగిందని. అన్ని అంశాలను పరిగణనకు తీసుకొని నివేదికలు అందజేయడం జరుగుతుందని. ముఖ్యంగా





కేజీబీవీలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలని మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ స్టోర్ రూమ్, తరగతి గదులు పరిశుభ్రంగా ఉందేందుకు పటిష్ట కార్యచరణ చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న వసతులు , ఇంకా మెరుగైన వసతులు వీటిపై ప్రత్యేక అధికారుల ద్వారా ప్రణాళిక తయారు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపల్స్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించిన

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి, జనవరి 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలం సీతారాంపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు జిల్లా కలెక్టర్‌ను బొకే అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాలయంలో అన్ని మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు సరిగా ఉన్నాయా, భోజనం నాణ్యత ఎలా ఉందని, టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయా, వాటిలో రన్నింగ్ వాటర్ వస్తున్నదా,



త్రాగునీటి సమస్య ఏమైనా ఉందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొక్కలు నాటి కేజీబీవీ ఆవరణలో నిర్మిస్తున్న పెండింగ్‌లో ఉన్న సంపు నిర్మాణ పనులను పరిశీలించి ఆరా తీశారు. సంపు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం స్టోరేజ్ ని పరిశీలించి సరకుల నిల్వలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్టర్ లను పరిశీలించి రిజిస్టర్ లో ఉన్న నిల్వలను స్టోరేజీలో ఉన్న నిల్వల వివరాలను ఆరా తీసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ సందర్శనలో ప్రిన్సిపల్ మంగమ్మ , ఎమ్మార్వోవిజయ్ కుమార్, ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ భానుశ్రీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, జనవరి 9,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనుల తీరును శుక్రవారం దోమకొండ మండలం సీతారాంపల్లి గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి తదితర అంశాలను క్షుణ్ణంగా



పరిశీలించారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులు, సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే లబ్ధిదారులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి,ఎతీశీ విజయ కుమార్, , ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ నర్సయ్య, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

# రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుదాం

**-ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం చిన్నారులకు అవసరం**

**-తలసేమియా వ్యాధి చిన్నారులను కాపాడుదాం**

కామారెడ్డి ,జనవరి 9, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం రోజున లక్ష్మీదేవి గార్డెన్స్ లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ కళాశాల,సాందీపని డిగ్రీ కళాశాల,స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాలను ఈరోజు నిర్వహించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహా అధ్యక్షులు జమీల్ హైమాద్ లు



పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 200 మందికి పైగా ఉన్నారని వారికి ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుదామని విద్యార్థులకు సూచించారు. ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 15 నుండి 20 రోజుల పాటు కాపాడవచ్చునని అలాంటి చిన్నారులు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది ఉన్నారని వారి చిన్న ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం 2023 నుండి నేటి వరకు ఐదు వేల యూనిట్ల రక్తాన్ని రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాల ద్వారా సేకరించి అందజేయడం జరిగిందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు జిల్లావ్యాప్తంగా ఉన్న యువత రక్తదానానికి కదిలి రావాలని అన్నారు మరిన్ని వివరాల కోసం 9492874006,8897349872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ,డాక్టర్ పుట్ల అనిల్,డాక్టర్ వేద ప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్ లు పాల్గొన్నారు.

# ప్రజల సూచనల మేరకు గోదావరి నది హారతి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**-ఈ నెల 11న భద్రాచలం గోదావరి నది హారతి కార్యక్రమం,**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 9

ఏరు ది రివర్ ఫెస్టివల్‌లో భాగంగా భద్రాచలంలో గోదావరి నది హారతి కార్యక్రమం ప్రారంభమై కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజలు, భక్తులు, పండితుల నుంచి వచ్చిన సూచనలు, విన్నపాలు సలహాలను పరిగణలోకి తీసుకొని, గత వారం ముందుగానే ప్రకటించినట్లుగా ఈ వారం నుంచి ప్రతి ఆదివారం నది హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. గత రెండు శనివారాలలో




భద్రాచలం గోదావరి ఘాట్ వద్ద నిర్వహించిన నది హారతి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. ప్రజల సౌకర్యం, స్థానిక సంప్రదాయాల పరిరక్షణ, అలాగే కార్యక్రమానికి మరింత విస్తృత భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో గోదావరి నది హారతి కార్యక్రమాన్ని ఇకపై ప్రతి ఆదివారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గోదావరి నది ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, నది పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని గోదావరి నది సంరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## కొరివిపల్లి గ్రామంలో మైనంపల్లి హనుమంతరావు 61 జన్మదిన వేడుకలు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జనవరి 9 (తెలంగాణ పత్రిక)



చిన్నశంకరంపేట మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తన సొంత గ్రామమైన చిన్న శంకరంపేట మండలం కోరిపల్లి తన స్వగ్రామంలో 61వ జన్మదిన వేడుకలు ఘనంగా శనివారం జరుపుకోనున్నారు. అయితే మెదక్ జిల్లాలో ఎమ్మెల్యేగా పనిచేసి మల్కాజిగిరి అసెంబ్లీ కి ఇక్కడి నుండి వెళ్లిపోయి గెలుపొందారు. ఇక్కడి అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నేడు జన్మదిన వేడుకలకు వేదిక ముస్తాబయింది. నేటి జన్మదిన వేడుకలకు చుట్టుపక్క గ్రామాల ప్రజలు హాజరవుతున్నట్లు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నట్లు తెలిపారు

## కోరపల్లి ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



హుజురాబాద్ జనవరి 09 (తెలంగాణ పత్రిక)

కోరపల్లి ఉన్నత పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు . అందులో భాగంగా విద్యార్థినీవిద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మాయిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలైన అమ్మాయిలకు అభినందనలతో పాటు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పి.రాజయ్య,పి శ్రీనివాస్,ఎ.నరహరి,సి. రవికాంత్ ,రాజు,పి.కుమారస్వామి,పి.రాజు, కె. పద్మ,పి.విజేందర్ రెడ్డి,శ్రీమన్‌లు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో ఉచిత వైద్య శిబిరం




హుజురాబాద్ జనవరి 09 (తెలంగాణ పత్రిక)

జిల్లా కలెక్టర్ ,జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి, విద్యా శాఖాధికార్ల ఆదేశాల మేరకు జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, మండల విద్యా శాఖాధికారిణి హేమలత ఆధ్వర్యంలో జమ్మికుంట గ్రామీణ పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని అన్ని హాస్టల్స్ ల లోని వంట సిబ్బందికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు జమ్మికుంట లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంనకు వచ్చిన సిబ్బందికి అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం, ఓరల్ క్యాన్సర్, సర్వేయికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సీజనల్ వ్యాధుల పై డాక్టర్ వరుణ అవగాహన కల్పించినారు. అనంతరం వంట సిబ్బందికి వైద్య పరీక్షలు 68 మందికి నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేయడం జరిగినది. చేతుల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశు భ్రత పరిసరాల పరిశుభ్రత గురించి వంట సిబ్బందికి అవగాహన కల్పించనైనది. వంట గదిలో సామానుల నిల్వల గురించి అవగాహన కలిగి వుండాలని సిబ్బందికి సూచించనైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారిణులు డాక్టర్ వరుణ, డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, మండల విద్యా శాఖాధికారి హేమలత, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, రాధ, మంజుల ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు వంట సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీవీబీ స్కూల్ &కాలేజ్ లో ఆర్ఆర్ఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన... ఎస్సై కృష్ణయ్య



**మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి 9:(తెలంగాణ పత్రిక):-**

నల్గొండ జిల్లా ఉన్నత అధికారి ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఐపిఎస్ ఆదేశాల మేరకు, మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని కేజీవీబీ స్కూల్ & కాలేజీ లో ఈరోజు ఆర్ఆర్ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాడ్గులపల్లి ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ రహదారి భద్రత, నియమాలు, బాధ్యత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాలు, హెల్మెట్ మరియు సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ప్రతి విషయంలోనూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. చైనా మాంజా ను యువకులు పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో దానిని వాడకూడదని దానివల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రహదారి భద్రతా కమిటీ సభ్యులు, 200 మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు 120 మంది పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుకు ఘన స్వాగతం

-బిజెపి శ్రేణులు శాలువాతో సన్మానం



**ఆత్మకూరు: జనవరి 09,( తెలంగాణ పత్రిక):**

ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన అనంతరం మొట్టమొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన ఎన్. రామచంద్ర రావు కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆత్మకూరులోని ఎన్ఎస్ఆర్ హోటల్‌లో, భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలుసుకొని, శాలువాతో సన్మానం చేసి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో రామచంద్ర రావు గారి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీకార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సన్నద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 09:**

టిఎస్ యుటిఎఫ్ చిన్నంబావి మండల శాఖ ఆధ్వర్యంలో టిఎస్ యుటిఎఫ్ 2026 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద దగడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల విద్యా శాఖాధికారి పిఆర్.రాజేందర్ రావు, దగడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.గోవింద్, అయ్యవారిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎ.లక్ష్మణ్ గౌడ్, అతిథులుగా పాల్గొని డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ చిన్నంబావి మండల అధ్యక్షులు భోగరాజు వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం టిఎస్ యుటిఎఫ్ ఒక్కటేనని అన్నారు. ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు వెంటనే చెల్లించడంతో పాటు పీఆర్‌సీని తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి కె.శివ శంకర్, కోశాధికారి డి.బాలరాజు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు.113. అంగన్వాడి సెంటర్లకు గ్యాస్ పోయిల పంపిణీ

**తెలంగాణ పత్రిక బోధన మండలం. జనవరి.9.**

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని ఈరోజుబోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారుడు మరియు జిల్లా కలెక్టర్ త్రిపాఠి గారి ఆధ్వర్యంలో బోధన్ లైన్స్ క్లబ్లో అంగన్వాడీ కేంద్రాలకు.113. గ్యాస్ పో యిల పంపిణీ చేయడం జరిగింది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ చావడి వద్ద బస్తి దవఖానను ఓపెనింగ్ చేశారు మరియు అనంతరం బే ల్లాల్ గ్రామనీ కీ వెళ్లి గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట జిల్లా కలెక్టర్ త్రి పాటి మొదటిసారి బోధన్ పట్టణానికి రావడం అలాగే ఆమె లయన్స క్లబ్ లో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు సరైన



ఆహారం అందించాలని మరియు బాలింతలకు సరైన సమయానికి ఆహారం అందించాలని ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు పిల్లలను చాలా జాగ్రత్తగా చూడాలి అ జాగ్రత్త వహించకూడదు అని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ స ల హా దారుడు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆయన వెంట జిల్లా కలెక్టర్ త్రిపాటి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్



మా బోధన్ ఎమ్మార్వో విట్టల్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మజ శరత్ రెడ్డి డెలికేట్ గంగా శంకర్ బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణసంకటంగా చైనా మాంజా.. చింతగూడలో విద్యార్థులకు 'అటవీ' హెచ్చరిక!

**తెలంగాణ పత్రిక అదిలాబాద్ బ్యూరో జనవరి 9 :**

వినోదం ప్రాణాలను బలితీసుకోకూడదు.. పండుగ వేళ గాలిపటాల జోరులో ప్రాణాపాయం పొంచి ఉండకూడదు.. ఇదే లక్ష్యంతో అటవీ శాఖ మరియు గ్రామ పంచాయతీ సంయుక్తంగా చింతగూడలో గట్టి హెచ్చరిక జారీ చేశాయి. నిషేధిత చైనా మాంజా వాడకం మనుషులకే కాక, పక్షులకు కూడా మృత్యుపాశంగా మారుతోందని నినదించారు. అవగాహన సదస్సులో ముఖ్యాంశాలు: 1. మేడలపై జాగ్రత్త సర్పంచ్ సుతారి సుమలత వినయ్ కుమార్ హెచ్చరిక: సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులు ఉత్సాహంగా గాలిపటాలు ఎగురవేసే క్రమంలో తమ భద్రతను విస్మరించవద్దని సర్పంచ్ సుతారి సుమలత వినయ్ కుమార్ సూచించారు. ముఖ్యంగా పిట్టగోడలు లేని భవనాలపై, బోడ బంగ్లాలపై గాలిపటాలు ఎగురవేస్తూ ప్రమాదాల బారిన పడొద్దని, ప్రాణాలను పణంగా పెట్టవద్దని హితవు పలికారు.



2. చైనా మాంజా అంటే మృత్యుపాశమే ఫారెస్ట్ అధికారి భోజ్యా నాయక్: చైనా మాంజా వినియోగం చట్టరీత్యా నేరమని ఫారెస్ట్ సెక్షన్ అధికారి భోజ్యా నాయక్ స్పష్టం చేశారు. "ఇది పర్యావరణానికి శాపం. పక్షుల ప్రాణాలు తీయడమే కాకుండా, రోడ్డుపై వెళ్లే వాహనదారుల పాలిట యమపాశంగా మారుతోంది. ఈ మాంజా వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు" అని విద్యార్థులను అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో భాగస్వాములు: ఈ అవగాహన సదస్సులో విద్యార్థులతో పాటు



పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు చురుగ్గా పాల్గొన్నారు: ముఖ్య అతిథులు: పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, మండల మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్. ప్రజా ప్రతినిధులు: ఉప సర్పంచ్ ఆసంపల్లి కావ్య అనిల్, వార్డు సభ్యులు మేకల అక్షయ్ కుమార్, కొండూకూరి సురేష్, పెంద్రం రవీందర్, లాకావత్ రేణుక మహేందర్. సిబ్బంది: పాఠశాల బోధనా సిబ్బంది మరియు అటవీ శాఖ సిబ్బంది. నిర్ణయం: చైనా మాంజాను బహిష్కరించాలని, పర్యావరణ హితమైన దారంతోనే పండుగను జరుపుకోవాలని విద్యార్థులంతా ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## అడ్లూరు గ్రామపంచాయతీ మొదటి పాలకవర్గం సమావేశం

-గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం

-సర్పంచ్ గువ్వల శిరీష వెంకట్.

**కోదాడ : జనవరి 09 (తెలంగాణ పత్రిక)**

గ్రామపంచాయతీ మొదటి పాలకవర్గ సమావేశాన్ని శుక్రవారం కోదాడ మండలం అడ్లూరు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గువ్వల శిరీష వెంకట్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా తీర్మానంలో మాట్లాడుతూ. పులిచింతల ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో నుంచి అక్రమ పద్ధతిలో బదిలీ అయిన ప్లాట్లను క్యాన్సిల్ చేసి గ్రామానికి చెందిన 18 సంవత్సరాలు నిండిన యువతులకు ఇవ్వాలని. మిగిలిన ప్లాట్లను గ్రామపంచాయతీ పరిధిలోకి అందజేయాలని.



అలాగే గ్రామంలో ఉన్న యుపిఎస్ పాఠశాలను గురుకుల పాఠశాలగా మార్చి గ్రామానికి చెందిన పిల్లలకు ఎంట్రన్స్ ఎగ్జామ్ లేకుండా చదువుకోవడానికి అవకాశం కల్పించాలని, ఇళ్ల పట్టాలు లేకుండా అక్రమంగా ఇల్లు కట్టుకున్న వాళ్లకు నోటీసులు పంపించాలని గ్రామపంచాయతీ సిబ్బంది ఏకగ్రీవంగా తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ మరియు హుజూర్నగర్ ఆర్డిఓ లకు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీ వాటర్ పైప్ లైన్ కు మోటార్లు పెట్టిన వాళ్లకు కలెక్షన్ తొలగించాలని నోటీసు జారీ చేయడం జరిగింది. గ్రామంలోని వీధిలోని కరెంట్ స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగింది. అలాగే గ్రామంలో రోడ్ల పక్కన ఉన్న కంపచెట్లు తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు ముగ్గులు, కైట్ ఫెస్టివల్‌తో సందడి

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 9 తెలంగాణ పత్రిక**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలోని సీతారామపురం కాలనీలో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌తో పాటు జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్‌లలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు ఏ. నాగరాజు గారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయినీలు ఉత్సాహంగా పాల్గొని ఆకట్టుకునే రంగురంగుల ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు. ఉత్తమంగా ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ, సంక్రాంతి సెలవుల్లో భాగంగా



రంగేళి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందిస్తామని తెలిపారు. అదే విధంగా జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో కైట్ ఫెస్టివల్, సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు పాఠశాల ఆవరణలో అందమైన రంగవల్లికలు వేయగా, బాలురు కైట్ ఫెస్టివల్‌లో ఉత్సాహంగా పాల్గొని కేరింతలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ, పండుగలు



మన గొప్ప సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయులు, విద్యార్థులను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సంక్రాంతి సంబరాలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు.

## 25మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి

-కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పేదలకు రూ.7,65,000 మేరకు లబ్ధి

**జనవరి 9 తెలంగాణ పత్రిక**

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆదుకునేందుకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్)నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.7,65,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, తదితరులుతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరేలా, ఆరోగ్య భరోసా లభించేలా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# తారా డిగ్రీ కళాశాలవిద్యార్థులప్రతిభ అభినందనీయం

-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
-తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సు విజయవంతం

సంగారెడ్డిజనవరి 09 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి





తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంగారెడ్డికి చెందిన విద్యార్థులు నాలుగు రోజులపాటు నిర్వహించిన తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సులో కనబరిచిన ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను తారా కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి కళా నైపుణ్య శిక్షణా కోర్సులు విద్యార్థుల్లో మానసిక స్థిరత్వం, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు, భవిష్యత్తులో ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయని తెలిపారు. అరుదైన కళారూపాలను కాపాడుతూ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ కోర్సును నిర్వహించడం అభినందనీయమన్నారు. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, సోలాపూర్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ జ్ఞాన ప్రబోధిని, మల్లికార్జున హైస్కూల్, రాకంబాయి హత్తురే జూనియర్ కళాశాల, సోలాపూర్ వారి సంయుక్త సహకారంతో 25 గంటల తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఈ కోర్సును బోధించేందుకు సోలాపూర్‌కు చెందిన రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ మల్లికార్జున బిరాజ్‌దార్ కళాశాలకు వచ్చి, ఇక్కడే బస చేసి ప్రతిరోజు ఆరు గంటల చొప్పున శిక్షణ ఇచ్చి, విద్యార్థులకు తంజావూరు పెయింటింగ్‌కు సంబంధించిన కనీస నైపుణ్యాలను నేర్పించారని తెలిపారు. పెయింటింగ్ అన్నది మానసిక సౌందర్యానికి, సృజనాత్మకతకు ప్రతీక అని, ఈ కోర్సులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని నైపుణ్యాలు సాధించడాన్ని కలెక్టర్, కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకంగాఅభినందించారు. కోర్సును సమర్థవంతంగా బోధించిన మల్లికార్జున బిరాజ్‌దార్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపకురాలు డాక్టర్ అనురాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఉపాధి కల్పించే వృత్తి నైపుణ్య కోర్సుల ద్వారా విద్యార్థులు తమ కాళ్లపై తాము నిలబడే అవకాశం లభిస్తుందని, ఇతరులపై ఆధారపడే అవసరం తగ్గుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యను ప్రోత్సహించే దిశగా తారా కళాశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.నాలుగు రోజుల పాటు నిర్వహించిన తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసిందని, ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక బృందం పూర్తి సహకారం అందించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల ,జగదీశ్వర్, అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు జ్ఞాన ప్రబోధిని,సంస్థకు చెందిన మురళి, రిసోర్స్ పర్సన్ మల్లికార్జున బిరాజ్‌దార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మదన్ మోహన్ ఆధ్వర్యంలో లింగంపేటలో నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనం

కామారెడ్డి, జనవరి 9, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలింగంపేట్ మండల కేంద్రంలోని జీఎన్ఆర్గార్డెన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు మరియు వార్డు సభ్యులతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని 176 గ్రామాల నుంచి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిపి 5000 మందికి పైగా భారీ సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే మదన్ మోహన్ కి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమ ప్రారంభంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ జ్యోతిని వెలిగించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లు అందరూ తమ విధులు పట్ల అవగాహన కలిగి ఉండాలని, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు ,వార్డు సభ్యులు పరస్పర సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. సర్పంచ్ ల విధి నిర్వహణలో వారికి పూర్తిగా స్వేచ్ఛ ఇవ్వాలని, అదేవిధంగా మహిళా సర్పంచ్ ల స్థానంలో కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోకుండా, మహిళా సర్పంచ్ లు ముందుండి వారి యొక్క విధులు నిర్వహించాలని చెప్పారు. గత ప్రభుత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం పూర్తిగా నిర్లక్ష్యానికి గురి అయ్యిందని ఇప్పుడు మనం అందరం కలిసి పునర్నిర్మాణం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేదుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో రోడ్లు, డ్రైనేజిలు, వీధి దీపాలు,త్రాగు నీరు, ప్రాథమిక ఆరోగ్యం మరియు ఇతర మౌలిక సదుపాయల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుదామని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలినెలకు రెండు సార్లు ప్రభుత్వ పాఠశాలల్లో జీపీ పాలకవర్గం మొత్తం వెళ్లి మధ్యాహ్నం భోజనం చేయాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి ప్రతీ సర్పంచ్ కు తాను పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం తన ఆశయం అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సర్పంచ్ లు హుందాగా వ్యవహరించాలని, పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరినీ కలుపుకొని వెళ్లాలని, గ్రామ అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. గ్రామ అభివృద్దే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందే విధంగా పని చేస్తూ,మంచి పేరు ప్రఖ్యాతులు ఘడిస్తూ, గ్రామ ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోవాలని ఆశా భావం వ్యక్తం చేశారు. అదేవిధంగా సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు, గౌరవం ఉంటుందని. కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అంటే డిసిప్లిన డిసిప్లిన్ అంటే కాంగ్రెస్" అని అన్నారు.

209 గ్రామ పంచాయతీల్లో 176 చోట్ల కాంగ్రెస్ జెండా ఎగిరిందని, ఇది మాటల విజయం కాదని, ప్రజల తీర్పు, కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 46 సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికై చరిత్ర సృష్టించామని ఈ ఫలితాలతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితమైనదని సంతోషం వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో రాబోయే మున్సిపల్ మరియు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇంతకంటే మంచి ఫలితాలను సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా అందించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు,పార్టీ సీనియర్ నాయకులు, నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ లో 36 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న సిసి రోడ్ పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 9 తెలంగాణ పత్రిక





చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో డివిజన్లోని ఇందిరానగర్ కాలనీలో సుమారు 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణం అధికారుల పర్యవేక్షణలో జరగాలని నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని, సంక్రాంతి పండుగ లోపు రోడ్ల నిర్మాణం పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ప్రజలకు సంక్రాంతి పండుగ వేళ ముగ్గులు వేసుకునే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఏఈ రాజ్ కుమార్ నీ కోరడం జరిగింది ప్రజలు కట్టిన పన్నుల ద్వారా చేస్తున్న అభివృద్ధి పనులలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిన వెంటనే క్యూరింగ్ కూడా సమయానుసారం నిర్ణీత సమయం వరకు కచ్చితంగా చేపట్టాలని ఆదేశించడం జరిగింది కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఇందిరా నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ యాదవ్ కార్యదర్శి బాలకృష్ణ గౌడ్ సభ్యులు మల్లికార్జున్, మొదలగు వారు పాల్గొన్నారు.

## బోర్ మోటర్ ప్రారంభించిన యాడవరం సర్పంచ్

కామారెడ్డి, జనవరి 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంయాడారం గ్రామంలో మూడవ వార్డ్ లో సింగల్ ఫేస్ మోటర్ నో శుక్రవారం గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి రజిత ,రాజశేఖర్ వార్డ్ మెంబర్ కుమ్మరి రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## గండుగులపల్లి లో ఘనంగా ఆంధ్రప్రభ క్యాలెండర్ ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 9

దమ్మపేట మండలం గండుగులపల్లి లో శుక్రవారం ఆంధ్రప్రభ క్యాలండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర నీటి పారుదల సి ఏ డి ఆహార పౌర సంబంధాల శాఖల మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి , అశ్వారావుపేట , సత్తుపల్లి ఎమ్మెల్యేలు జారే ఆది నారాయణ , మట్టా రాగమయి ,ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లతో దమ్మపేట ఆంధ్రప్రభ రిపోర్టర్ ఈశ్వర్

## కామారెడ్డిలో ఐదేళ్లలో చోరీ లక్షల రూపాయలు లూటీ



కామారెడ్డి, జనవరి 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు.. ఏకంగా ఐదు దుకాణాల్లో చోరీలకు పాల్పడడం కలకలం సృష్టిస్తోంది. జిల్లాలో చోరీల కట్టడికి పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం కనిపించడంలేదు. దొంగలు తరచూ ఎక్కడో ఒకచోట చోరీలకు పాల్పడుతున్నారు. కామారెడ్డి పట్టణంలో గురువారం అర్ధరాత్రి తర్వాత దుండగులు ఏకంగా ఐదు దుకాణాలలో చోరీకి పాల్పడ్డారు. పట్టణంలోని భగత్ సింగ్ నగర్లో జిరాక్స్ షాప్, ఆన్లైన్, బ్యాంగిల్ స్టోర్తో పాటు కొత్త బస్టాండ్ ఏరియాలోని ప్రియా డీలక్స్ రోడ్డులో రెండు మొబైల్ దుకాణాల షట్టర్లను పగులగట్టి భారీగా నగదు, వస్తువులను ఎత్తుకెళ్లారు. ఈ ఐదు దుకాణాల్లో సుమారు రూ.5 లక్షల వరకు నగదు, వివిధ వస్తువులు దుండగులు ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఎప్పటిలాగే బాధిత షాపుల యజమానులు దుకాణాలకు వెళ్లగా షట్లర్లు పగులగొట్టి ఉండడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఉప్పల్ మినీ శిల్పారామములో "థెరమెటిక్ ఎగ్జిబిషన్ "



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 9 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మినీ శిల్పారామం లో "థీమాటిక్ ఎక్సహిబిషన్" సందర్బంగా ఏఓజు భరతనాట్యం మరియు కథక్ నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి సత్యశ్రీ సిరి చందన శిష్య బృందం భరతనాట్య అర్చన మిశ్ర శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శన పుష్పాంజలి గురువందనా గజవదాన సరస్వతి వందన తరణ మొదలైన అంశాలను ప్రదర్శించారు

## బీసీ 42శాతం రిజర్వేషన్లు పెంచాకే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి.... లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 9:(తెలంగాణ పత్రిక):-



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు వెళతామని అనడం బీసీ లకు తీవ్ర అన్యాయం చేయడమేనని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీసీలకు అన్యాయం జరిగిందని మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున డబ్బు ప్రభావం ఉంటుశీది కనుక బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తేనే ఎక్కువ మంది కౌన్సిలర్లు మరియు చైర్మన్లు అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, బంటు సైదులు, ధోనేటి శేఖర్ శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ లోనివాసవి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



కామారెడ్డి ,జనవరి 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని వాసవి స్కూల్లో విద్యార్థులు శుక్రవారం ముగ్గులతో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు విద్యార్థినిలు రంగురంగుల ముగ్గులు వేసి పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు పరిసరాలు చూడముచ్చటగా కనువిందు చేశాయి బాలురు రకరకాల పతంగులను ఎగురవేసి సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు సంబరాలలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రామచంద్రం ఉపాధ్యాయులు మమత వనిత తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ముందస్తుగా ఘనంగా సంక్రాంతి సంబరాలు.



కోదాడ : జనవరి 09 (తెలంగాణ పత్రిక)

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో శుక్రవారం సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ముందస్తుగా విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పీఎం శ్రీ, ఏక్ బారత్ శ్రేష్టభారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులు తెలంగాణ హర్యానా వేషధారణలో సంక్రాంతి పండుగ సంబరాలు, సాంప్రదాయాలను అనుకరిస్తూ ఆవిష్కరించినారు. బసవన్న గంగిరెద్దు, హరిదాసు, తెలుగింటి లోగిళ్ళలో భిక్షాటన, సంక్రాంతి పిండి వంటలు, భోగిమంటలు, రంగవల్లి ముగ్గులు, పతంగులతో ఉత్సాహంగా ఉల్లాసంగా సంక్రాంతి పాటలతో నృత్య ప్రదర్శనలు సంబరాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి కోదాడ, ఎండి. సలీం షరీఫ్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమా నిర్వాహకురాలు పద్మావతి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



కోదాడ : జనవరి09 (తెలంగాణ పత్రిక)

జోనల్ ఇన్చార్జి స్నేహలత ఆధ్వర్యంలో ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ముందస్తుగా ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహలత మాట్లాడుతూ పండగంటే ఒకరికొకరు సహాయం చేసుకుంటూ సుఖసంతోషాలతో ఉండే పండుగ సంక్రాంతి పండుగ అన్నారు. మా పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందు స్థాయిలో ఉండాలని. పాఠశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ముగ్గులలో రంగుల మాదిరిగానే జీవితం రంగుల మయం కావాలని కోరుకున్నారు. విద్యార్థులకు అన్ని విషయాలలో అవగాహన తెలియజేయడమే మా పాఠశాల యొక్క ప్రాముఖ్యత అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ ఈ సంక్రాంతి కి పాతదనం పోయి కొత్తదనంతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. భోగి మంటలను నిర్వహించి ఆటపాటలతో విద్యార్థులు అందరూ ఆనందించారు. గాలిపటాల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోచారం ఆలయ చోరీ కేసు ఛేదనడ పాత నేరస్థుడి అరెస్ట్

టాన్చెరు నియోజకవర్గం జనవరి 9 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఆలయ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. పోచారం గ్రామ శివారులోని తాళ్ళ మల్లన్న దేవాలయంలో తాళాలు పగులగొట్టి వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుడిని పటాన్‌చెరు గొల్లబస్తికి చెందిన దండు రవి (44)గా గుర్తించారు. అతడు గత కొంతకాలంగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్థుడని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే గత నెల 30న రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక స్కూటీని దొంగిలించిన రవి, అదే వాహనంపై వెళ్లి పోచారం మల్లన్న గుడిలో వెండి కిరీటాలు,




హారాలు, నాగపడగలు సుమారు 6 కిలోల వెండి (సుమారు రూ.12 లక్షల విలువ) గల వస్తువులను అపహరించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు, పటాన్‌చెరు మార్కెట్ రోడ్డులో నంబర్ ప్లేట్ లేని స్కూటీపై అనుమానాస్పదంగా తిరుగుతున్న రవిని గుర్తించారు. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా, ఎస్ఐ ఆసిఫ్ అలీ, సిబ్బంది అంజయ్య, సుకేష్ రెడ్డిలు వెంబడించి పట్టుకున్నారు. స్కూటీ డిక్కీని తనిఖీ చేయగా దొంగిలించిన వెండి ఆభరణాలు బయటపడ్డాయి. నిందితుడు 2008 నుంచి ఇప్పటివరకు సుమారు 30 కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడినట్లు నిందితుడు విచారణలో అంగీకరించినట్లు వెల్లడించారు. నిందితుడి నుంచి 6 కిలోల వెండి ఆభరణాలతో పాటు స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు, అతడిని రిమాండ్‌కు తరలించినట్లు ఆర్‌సీ పురం ఏసీపీ శ్రీనివాస్ కుమార్ మీడియాకు తెలిపారు.

## పెద్దాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

-వెల్దుర్తి మండల తాసిల్దార్ శ్రీనివాస్ చారి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 09 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం నెల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో ఉన్న సమస్యలను పరిశీలిస్తామని వెల్దుర్తి తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం పెద్దపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా ఎంపిక చేయగాజిల్లా కలెక్టర్, తూప్రాన్ ఆర్డీవోఆదేశాముల మేరకు శుక్రవారం గ్రామంలోగ్రామ సభ నిర్వహించారు.సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామములో



భూసమస్యలు ఉంటేధరఖాస్తుచేసుకోవాలన్నారు. అనంతరంప్రభుత్వ పాఠశాల అంగడివాడి కేంద్రాన్ని తనిఖీ నిర్వహించారు పాఠశాల మధ్యాహ్నం భోజన నాణ్యతను పరిశీలించారు పాఠశాలలో చదువుచున్న విద్యార్థులు బర్త్ సర్టిఫికెట్ లేనివారు అందరు మీసేవ లో దరఖాస్తు తీసుకుంటే సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు గ్రామములోని10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరు కులం ఆదాయం నివాసం ధ్రువ పత్రముల కోసం మీసేవలలో ఆర్జీ చేసుకోవాలని వెంటనే ధ్రువపత్రములును ఇస్తామన్నారు. సభలో గ్రామ సర్పంచ్ రంగారెడ్డి ఆర్ఐ నర్సింగ్ యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

-కత్రం శ్రీకాంత్ రెడ్డి సేవలు అభినందనీయం

-సీనియర్ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు

కోదాడ:జనవరి 09(తెలంగాణ పత్రిక)

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వాన్ని పటిష్టంగా ఉంచటానికి తోడ్పడతాయని సీనియర్ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శుక్రవారం కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కట్టకొమ్ముగూడెం బైపాస్ లో గల గ్రౌండ్ లో కత్రం ప్రీమియర్ లీగ్ 4 క్రికెట్ పోటీలను కత్రం ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, రాజమోహన్ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కత్రం శ్రీకాంత్ రెడ్డి అభిజ్ఞా రెడ్డి లు ఇతర దేశాలలో ఉంటూ సొంత గ్రామానికి, సొంత నియోజకవర్గానికి సేవ చేయాలనే సంకల్పంతో కత్రం ఫౌండేషన్ ఏర్పాటుచేసి గత మూడు సంవత్సరాలు క్రికెట్



పోటీలను విజయవంతంగా పూర్తి చేసుకొని నాలుగో సంవత్సరంలోకి అడుగుపెట్టినందుకు కత్రం ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల్లో కాకుండా విద్యపై ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎంతోమంది చదువుకు బాసటగా నిలిచి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ మొబైల్ వ్యాన్ ఏర్పాటుచేసి దాంట్లో డాక్టర్లను హెల్త్ సిబ్బందిని ఏర్పాటుచేసి గ్రామాలలో ఎంతోమందికి ఆరోగ్య విషయంలో బాసటగా నిలుస్తున్నారని అన్నారు.కత్రం విద్యా చేయూత కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులో ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువుతూ ఆర్థిక ఇబ్బందులు



ఎదుర్కొంటున్న మెడికల్ విద్యార్థి పిడమర్తి రంజిత్ కు రూ.25 వేల ఆర్థిక సాయం చెక్కును అందించారు. అలాగే ఇటీవల ఇండో– నేపాల్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన వడ్డేబోయిన సతీష్ కుమార్, జాతీయస్థాయి అలాగే మాస్టర్ ఆర్ట్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మేళ్లచెరువు కార్తీక్ రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ సీఐ శివ శంకర్ నాయక్, పి సత్తిబాబు, కృష్ణారెడ్డి, కృష్ణాపురం సర్పంచ్ జ్ఞానేందర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు, ముత్తవరపు రామారావు, వీరారెడ్డి, కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు కత్రం కిరణ్ రెడ్డి, బుడిగ రామాంజనేయులు, ముడియాల సత్యనారాయణ రెడ్డి, వేనేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియు టీఎస్ ధ్యేయం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 09:

పెబ్బేరు పట్టణంలోని స్థానిక ఎంఆర్సి భవనంలో పిఆర్టియు టీఎస్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంఈఓ ఎస్. జయరాములు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు టీఎస్ మండల అధ్యక్షులు చిన్న రాములు, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియు టీఎస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం పిఆర్టియు టీఎస్ అని పేర్కొన్నారు. త్వరలోనే ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి సాధించేందుకు కృషి చేస్తామని, అలాగే వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎ. విష్ణువర్ధన్ రావు, పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.నరసింహ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోకవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దయానంద, మహిళా కార్యదర్శి శర్మిష్టా దేవి పాల్గొన్నారు. అలాగే పిఆర్టియు టీఎస్ పెబ్బేరు మండల అసోసియేట్ అధ్యక్షులు బి.రవికుమార్, ప్రాథమిక సభ్యులు ఇంద్ర రావు, నాగిరెడ్డి, భాస్కర్



రెడ్డి, హరికుమార్, రాధారాణి, సుమిత్ర, భారతి, వరలక్ష్మి, భాగ్యచంద్రిక, శాంతాబాయి, సుమతి, పావని, సంధ్య తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డిగ్రీ కళాశాల,రోడ్లు,మినీ స్టేడియం మంజూరు చేయాలి కొనసాగుతున్న రిలే దీక్ష

ఇల్లంతకుంట జనవరి 9 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల సమస్యల పరిష్కారానికై చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమకారుడు, ఎంఆర్పీఎస్ జిల్లా కోకన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ 2014లో ఇల్లంతకుంట మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలంటూ నిర్వహించిన నిరాహార దీక్షలో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించిన విషయాన్ని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా నేటికీ ఇల్లంతకుంట మండల సమస్యలను



విస్మరించడం సరైంది కాదన్నారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మండల రోడ్డు సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, క్రీడాకారుల కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఎన్ని రోజులైనా నిరాహార దీక్ష కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం, బీఎస్పీ జిల్లా నాయకులు ఏనుగుల లింగన్న, సీపీఎం జిల్లా నాయకులు గరిగె రవి, బీఆర్ఎస్ నాయకులు చదువాల పర్శరాములు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు సావనపెల్లి రాములు, మంద ఆంజనేయులు, ఆయా గ్రామాల నాయకులు గరిగె శ్రీనివాస్, కైలాస్ తదితరులు పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్షకు మద్దతుగా పలు గ్రామాల నుంచి ప్రజలు సంఘీభావం తెలిపారు.

# సమ్మక్కసారలమ్మ జాతర ప్రశాంతంగా జరుపుకోవాలి

**-పటిష్ట బందోబస్త్ చట్ట ఉల్లంఘనలకు కఠిన చర్యలు**

**-వీణవంక మండల పోలీస్ అధికారి ఆవుల తిరుపతి..**

వీణవంక ప్రతినిధి, జనవరి 9 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలో రానున్న సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టినట్లు వీణవంక మండల పోలీస్ అధికారి ఆవుల తిరుపతి తెలిపారు. జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జాతరను భక్తిశ్రద్ధలతో, చట్ట నిబంధనలకు లోబడి, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలను



కోరారు. జాతర సందర్భంగా మద్యం సేవించి గొడవలకు దిగడం, అల్లర్లు సృష్టించడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం, మహిళలు మరియు భక్తులకు అసౌకర్యం కలిగించే చర్యలు చేస్తే వాటిని సహించబోమని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించి ఏ విధమైన గొడవలు, హింసాత్మక చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారానికి పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పోలీస్ అధికారి స్పష్టం చేశారు. అవసరమైతే కేసులు నమోదు చేసి బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, గస్తీ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందిస్తేనే జాతరను సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించగలమని ఆయన అన్నారు.

# ముదిరాజ్ సమాజానికి ఆదాయ మార్గంగా ఉచిత చేప పిల్లల పంపిణీ

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 09

పెబ్బేరు మండల కేంద్రాలోని రంగాపురం గ్రామంలో తెలంగాణ మత్స్యశాఖ ఆధ్వర్యంలో ముదిరాజ్ సమాజ సభ్యులకు ఉచిత చేప పిల్లల (ఫింగర్‌లింగ్స్) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో మత్స్య ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి హేమలత కృష్ణ రెడ్డి, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట బాలరాజ్ పాల్గొని, గ్రామ ఊర చెరువులో చేప పిల్లలను విడిచారు. చేప పిల్లల పంపిణీతో స్థానిక మత్స్యకారులకు నేరుగా లాభం చేకూరనుందని వారు పేర్కొన్నారు. తెలంగాణలో సుమారు 60 లక్షలకు పైగా జనాభా కలిగిన ముదిరాజ్ సమాజం సాంప్రదాయంగా చేపల వేట, చెరువుల నిర్వహణ, మత్స్య పెంపకాన్ని ఆధారంగా చేసుకుని జీవిస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ఈ సమాజానికి



స్థిరమైన ఆదాయ మార్గంగా మారనుంది. చెరువుల్లో చేప పిల్లలను వదలడం వల్ల చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగి, 68 నెలల్లో పంటగా మారి మంచి ఆదాయం అందిస్తుందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ముదిరాజ్ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పెరిగి, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.100150 కోట్ల వ్యయంతో లక్షలాది చేప పిల్లలను పంపిణీ చేస్తూ మత్స్యకారులకు బలమైన మద్దతు అందిస్తోంది. రంగాపురం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ముదిరాజ్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగితే ముదిరాజ్ కుటుంబాలు ఆర్థిక స్వావలంబన సాధిస్తాయని నాయకులు తెలిపారు. మత్స్యశాఖ అధికారులు, గ్రామ నాయకులు పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ముదిరాజ్ సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిద్దె రాములు, పద్మ చందు, పార్వతమ్మ ఆంజనేయులు, గౌని వేణుగోపాల్ రెడ్డి, మురళి రెడ్డి, మిద్దె గోవిందు, బుచ్చన్న, కావలి వెంకటస్వామి, డాక్టర్ రామలింగం, కావలి చిన్న కుర్మన్న, కావలి భగవంతు, బండమీది భగవంతు, పెంద్యామ్ రాముదు, ఈడిగ సత్యన్న గౌడ్, కావలి వీరన్న, బొగ్గు కృష్ణయ్య, వంగూర్ కృష్ణయ్య, దాది మన్యం, మసీదు కురుమన్న, సంధ్యపోగు కృష్ణతో పాటు గ్రామ నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీలో ముగ్గులు కైట్ ఫెస్టివల్ నిర్వహణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 9

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు కైట్ ఫెస్టివల్ ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి.వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా రంగురంగుల ముగ్గులను అలంకరించారు అబ్బాయిలు ఒకరిని మించి ఒకరు అన్న విధంగా పతంగులను ఎగరవేశారు పతంగుల ఎగరవేసే



కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందజేశారు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులంతా ఉత్సాహంగా గడిపారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రభాకర్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు ఎన్ఎస్ఎస్పిఓ పాక ధర్మపురి, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్.శ్రవణ్ కుమార్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ అది విష్ణు, కేవీ. బిక్షమయ్య,మనోహర్, శ్రీనివాస్,కృష్ణ ప్రసాద్, మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జగన్నాథం దీపిక, భార్గవి, రమ్య రవీందర్, శంకర్ తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు కర్ల రాజేష్ సంతాప సభను జయప్రదం చేయాలి

చిలుకూరు జనవరి 09: ( తెలంగాణ పత్రిక )

మండలం లోని పోలేనిగూడెం గ్రామం లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో, కర్ల రాజేష్ సంతాప సభ సమాయత్త సమావేశం, శుక్రవారం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, దళిత యువకుడు కర్ల రాజేష్ మరణానికి కారణమైన ప్రతి పోలీసు పై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటి చట్టం క్రింద, మర్డర్ కేసు క్రింద చర్యలు తీసుకుని వారిని సర్వీసుల నుండి తొలగించేదాకా పోరాటం సాగిస్తామని అన్నారు. ఎమ్మార్పీఎస్



అధినేత మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురై మరణించిన కోదాడ పట్టణ యువకుడు కర్ల రాజేష్ సంతాప సభను వేలాది మందితో కోదాడ పట్టణం లో నిర్వహిస్తున్నామని ఈ సభను జయప్రదం చేయడానికి మాదిగలు ప్రజాస్వామిక వాదులు ఇంటికొక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,ఎం ఎస్ పి జాతీయ నాయకులు వంగూరి ఆనంద్ రావు మాదిగ,ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,ఎం ఎస్ పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ,ఎం ఎస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, మండల నాయకులు మేరీగ రామారావ్ మాదిగ, సిద్దెల పిచ్చయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు,

# గాంధీజీ లో సంక్రాంత్రి వేడుకలు

చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 9

చండూరు మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు రంగురంగులతో ఆటపాటలతో విద్యార్థుల హరిదాసు వేషధారణలో సంక్రాంతి పండుగకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో




ఇంటిముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగి మంటలు వెలిగించి ఆ మంటల్లో పిడకలు వేసి,ఆ పిడకల భస్మాన్నీ నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చెడు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను భోగి మంటల్లో వేయాలన్నారు. అదేవిధంగా రేగి పండ్లను నీళ్ళలో వేసి ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని, పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని, అందరికి శు భం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, ఆటపాటలతో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సంబరాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భార్గవ్,రాధిక,కృష్ణయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉనుక తో నిత్యం ప్రయాణికులకు నరకం..

**-రైస్ మిల్లులపై చూసి చూడనట్లుగా అధికారులు..**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 9

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట నుండి కొత్తపెల్లి రోడ్డు వద్ద కొలువైన రైస్ మిల్లు నిత్యం ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారాయి, రైస్ మిల్ వాహనదారుల పాలిట శాపంగా మారాయి. అదే కాకుండా మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. రైస్ మిల్ నుండి వచ్చే ఉనుక రోడ్డుపై ప్రయాణం చేసే వారి కంట్లో పడి ఉపాశమానం లేకుండా చేస్తున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ప్రవర్తించడం సబబు కాదని వాహనదారులు యజమాన్యాన్ని హెచ్చరిస్తున్నారు. పలుమార్లు ఇదే పరిస్థితి నెలకొన్న కూడా రైస్ మిల్లు యజమానుల తీరు మాత్రం మారడం లేదు. ఎవరేం చేసుకుంటే మాకేంటి అని ఫ్యాన్ల కింద సేద తీరుతున్నారని విమర్శలు కూడా వస్తున్నాయి. రైస్ మిల్లుల నుండి వచ్చే వునుక కంట్లో పడటం వలన కన్ను పోయే దాఖలాలు కూడా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రయాణికుల ఇబ్బందులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




చిలుకూరు జనవరి 09: ( తెలంగాణ పత్రిక )

మండల కేంద్రంలోని హైస్కూల్ నందు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ని శుక్రవారం ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సురగాని లింగయ్య, ప్రధాన కార్యదర్శి పుట్టపాక నరసింహారావు, మాట్లాడుతూ, సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని 317 జీవోని రద్దు చేయాలని, జిపిఎఫ్ పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిపిఎస్ ని రద్దుచేసి పూర్తిస్థాయిలో పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని కోరారు, ఈ కార్యక్రమంలో, గుండు ఆదినారాయణ, అంకిరెడ్డి, కందిబండ రామారావు, కైలాసం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు,

## చౌడర్‌గూడలో ఆహార సలాహ కేంద్రం ప్రారంభం



రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 08 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌడర్‌గూడ గ్రామంలో ప్రజల ఆరోగ్యాభివృద్ధే లక్ష్యంగా ఆహార సలాహ కేంద్రం ను శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మాల్చలం లక్ష్మీ , ఉపసర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ , వార్డు సభ్యులు హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఆహార సలాహ కేంద్రం ను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చెందిన కమ్యూనిటీ సైన్స్ విద్యార్థులు, రావెప్ ప్రోగ్రామ్ లో భాగంగా ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు మధుమేహం, రక్తపోటు, కిడ్నీ సమస్యలు, థైరాయిడ్, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పిల్లల పోషకాహారం వంటి అంశాలపై వ్యక్తిగత ఆహార సలహాలు అందించనున్నట్లు విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆహార సలాహ కేంద్రం ద్వారా గ్రామంలో ఆరోగ్యకర జీవనశైలికి మంచి మార్గదర్శనం లభిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మంత్రి సీతక్క అనసూయ తో కలసి సమ్మక్క సారక్క ల దర్శనం చేసుకున్న చిలకమర్రి మహేందర్.



రాజేంద్రనగర్ ప్రతినిధి,జనవరి 08 తెలంగాణ పత్రిక.

మేడారంలో పంచాయతీరాజ్, రూరల్ డవలప్మెంట్ మంత్రులు ధనసరి అనసూయ సీతక్క తో కలసి శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ సమ్మక్క సారక్క ల దర్శనం చేసుకున్నారు. చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ తో పాటు వారి మిత్రబృందం విక్రమ్, సునీల్, గోపాల్ రావు, మహేష్, బోసురాజు, సత్యం, నాగరాజు, సందీప్ పాల్గొన్నారు.

## హెచ్ఎంటినగర్ పెద్ద చెరువులో

**గుర్రపు డెక్కను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 9 తెలంగాణ పత్రిక

నాచారం హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు చెరువులో విపరీతంగా గుర్రపు డెక్క పెరిగి ఉండటంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు గుర్రపు డెక్క పూర్తిగా తొలగించే వరకు బిల్లులు రాయవద్దని తక్షణమే తొలగింపు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు దోమల కారణంగా హెచ్ఎంటి నగర్ ఇంద్రానగర్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజారోగ్య పరిరక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే చెరువు కట్టపైకి వెళ్లేందుకు ఒకే ఒక్క దారి ఉంచి మిగిలిన అన్ని మార్గాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానందం ఇరిగేషన్ ఈ ఈ రామకృష్ణ ఏ ఈ ఆంజనేయులు ఇంజనీరింగ్ డి ఈ ఉమామహేశ్వరి వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాచారం డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కామారెడ్డి శివారులో ఆటో బోల్తా 15 మందికి గాయాలు

కామారెడ్డి , జనవరి 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఆటో బోల్తా పడి 15 మందికి గాయాలైన ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఎదుట చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంలింగంపేట మండలం సురాయిపల్లి తండాకు చెందిన 15 మంది వ్యవసాయ కూలీలు వరినాట్లు వేయడానికి భిక్కనూరు మండలం అంతంపల్లి గ్రామానికి వచ్చారు. వరి నాటు వేసి తిరిగి సాయంత్రం ఆటోలో వెళ్తుండగా కామారెడ్డి లోని ఎస్ఆర్ గార్డెన్ ఎదుట ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న 15 మందిలో ఐదుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ కి ఫోన్ చేయగా స్పందించిన అంబులెన్స్ పైలెట్ ప్రశాంత్, ఈఎంటీ అనీల్ గాయపడిన వారిని హుటాహుటిన కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ను దర్శించుకున్న

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి**

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 09:(తెలంగాణ పత్రిక)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గాభవాని మాతను దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి శు క్రవారం ఆమె ఏడుపాయల కు చేరుకోగా ఆలయ అధికారులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె వన దుర్గమ్మ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. వీరికి ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఆమె వెంట నర్సాపూర్ నియోజక వర్గ నాయకులు, ఆలయ సిబ్బంది, పురోహితులు పార్థివ శర్మ ఉన్నారు.

# వివాదాస్పదమవుతున్న మేడిపల్లి సర్పంచ్ ఎన్నిక

**-ఎస్సీ స్థానంలో బీసీ వర్గానికి చెందిన సుగుణ గెలుపు అంటూ ఆరోపణలు**

**-న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ప్రత్యర్థి అభ్యర్థి ఆలంపల్లి లావణ్య భర్త నరసింహ**

యాచారం 09 (తెలంగాణ పత్రిక ):-



రంగారెడ్డి జిల్లా,యాచారం మండలం,మేడిపల్లి సర్పంచి ఎన్నిక వివాదాస్పదంగా మారి న్యాయస్థానం వరకు వెళ్ళింది.వివరాల్లోకి వెళితే మేడిపల్లి సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ మహిళకు కేటాయించారు.ముచ్చర్ల సుగుణ 300 ఓట్ల మెజారిటీతో ఆలంపల్లి లావణ్య పై విజయం సాధించారు.సుగుణ బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ అయినందున ఎస్సీకి కేటాయించిన స్థానంలో ఆమె ఎన్నిక ఎలా చెల్లుతుందని ఆలంపల్లి లావణ్య భర్త నరసింహ యాచారం మండల తహసిల్దార్,ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి కి ఫిర్యాదు చేశారు.కోర్టును కూడా ఆశ్రయించారు.అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశారు.ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సంపత్ ను పెళ్లి చేసుకుంటే ఎస్సీ ఎలా అవుతుందని ప్రశ్నించారు.నామ పత్రాలు పరిశీలించినప్పుడే ఫిర్యాదు చేశామని,అయినా అధికారులు పట్టించుకోలేదని పేర్కొన్నారు.రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి ఎస్సీ ధ్రువపత్రం పొందారని ఆరోపించారని,సొంత గ్రామములో ప్రేమించి పెళ్లి చేసుకుని ఆమెది ఏ కులం అనేది తనకు తెలియదని సంపత్ పేర్కొనడం విడ్డూరం.సుగుణ కుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తుకి కుమారుడి కుల ధ్రువీకరణ పత్రం జత చేశారని,ఆ ఆధారంతోనే ఆమెకు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చామని తహసిల్దార్ వివరించారు.గెలిచిన సర్పంచ్ అభ్యర్థి ముచ్చర్ల సుగుణ బీసీ కులం గౌడ్ సామాజిక వర్గానికి చెందిన కుటుంబం తండ్రి (లేట్ )ఎరుకలి సత్యనారాయణ గౌడ్ తండ్రి జంగయ్య గౌడ్,తల్లి పేరు ఎరుకలి లక్ష్మమ్మగౌడ్ (లేట్) సత్యనారాయణ నివాసం మేడిపల్లి సర్పంచ్ అభ్యర్థి అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమంగా ఉద్దేశపూర్వకంగా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం పొంది ఎన్నికల్లో పోటీ చేయడం జరిగిందని,ఈ వ్యవహారంలో గ్రామస్థాయిలో ఎటువంటి విచారణ చేయకుండా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చిన అధికారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని భారత రాజ్యాంగం పరిధిలో పనిచేసే ఎన్నికల అధికారులను తప్పుదోవ పట్టించి తప్పుడు పత్రాలతో గెలుపొంది,రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన వాళ్ళపై తక్షణమే విచారణ జరిపించి పదవి నుండి తొలగించి ఆ స్థానంలో ఆలంపల్లి లావణ్య ను అధికారికంగా ప్రకటించాలని అన్నారు.అప్పటివరకు వాళ్ళ ద్వారా గ్రామపంచాయతీలో ఎటువంటి అధికారిక వ్యవహారాలు జరపకుండా తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని అలాగే వీరు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినందున వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

## అశ్వారావుపేట నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ పథకాలు

**-రైతు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం.**

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల.**

**-తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్**

**-భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 9





రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి/సహజ వ్యవసాయ విధానాల అమలుకు అశ్వారావుపేటను కేంద్రంగా చేసుకొని శ్రీకారం చుట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు మేళా, టీజీ ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూసార పరీక్షఆయిల్‌పామ్ పత్రాల సమగ్ర పరిశీలనా ప్రయోగశాల, నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమాలను మంత్రులు ప్రారంభించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో బయోడైవర్సిటీ పార్కు ఏర్పాటు, రూ.5 కోట్లతో బాలికల వసతి గృహ నిర్మాణం, రూ.3 కోట్లతో 3 కిలోమీటర్ల బీటీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వ్యవసాయ యంత్ర పరికరాలు, ఆధునిక సాంకేతిక సేద్య పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ సామగ్రితో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను మంత్రులు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. అనంతరం రైతు మేళాలో పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దివంగత నేత ఎన్టీఆర్ మంజూరుతో సుమారు 35 సంవత్సరాల క్రితం స్థాపించిన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల దేశ విదేశాల్లో నిపుణులను తయారు చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిందన్నారు. ఈ కళాశాల అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రూ.8 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ కళాశాల కంటే మిన్నగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ పంట వేసినా పండించే సామర్థ్యం ఉన్న రైతులు ఉన్నారని ప్రశంసించారు. ఆయిల్‌పామ్ సాగులో కోకో, మిరియాలు, జాజి వంటి అనుబంధ పంటలను కూడా రైతులు విజయవంతంగా సాగు చేస్తున్నారని తెలిపారు. గిరిజన రైతులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో గోదావరి జలాలతో పాటు అధిక ఆదాయం ఇచ్చే ఆధునిక పంటలను సాగు చేసి జిల్లా తెలంగాణకే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారని, చిన్న, సన్నకారు, గిరిజన, బీసీ రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చొరవతో 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 2047 నాటికి వ్యవసాయ రంగం ద్వారా 400 బిలియన్ డాలర్ల ఆదాయం సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం రెండూ రైతులకు అత్యంత ఉపయోగకరమైన పథకాలన్నారు. గతంలో నిలిచిపోయిన యాంత్రీకరణ పథకాలను పునఃప్రారంభించి 50 శాతం సబ్సిడీతో రైతులకు యంత్ర పరికరాలు అందించడం శు భపరిణామమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.31 లక్షల మంది రైతులకు రూ.101 కోట్ల వ్యయంతో వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో నాచురల్, ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఈ సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందన్నారు. వరి కొనుగోలులో 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో పాటు బోనస్ కూడా అందజేస్తున్నామని చెప్పారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ గుమ్మడవెల్లి ప్రాజెక్టు రింగ్‌బండ్ నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ముడిపడి ఉన్నందున ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని కోరారు. అశ్వారావుపేటలోని అంకమ్మ చెరువు నుంచి లోతువాగుదెబ్బతోగు ద్వారా గుమ్మడవెల్లి ప్రాజెక్టుకు నీరు చేరే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన భూ సేకరణ కొంతవరకు పూర్తై, కొంత పెండింగ్‌లో ఉందని పేర్కొంటూ భూ సేకరణను పూర్తి చేయాలని మంత్రులను కోరారు. మూకమామిడి ప్రాజెక్టు ద్వారా 7,675 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా వ్యవసాయ శాఖ మంత్రి దిశానిర్దేశంలో పలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, బయోచార్ తయారీ వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువ రైతులు ఆధునిక సాంకేతికతతో వ్యవసాయంలోకి రావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ యాంత్రీకరణను సమర్థవంతంగా వినియోగించుకొని రైతులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకంటే ఎక్కువ ఆదాయం సంపాదించే అవకాశం ఉందన్నారు. సమీకృత వ్యవసాయాన్ని అవలంబించాలని, ములకలపల్లి మండలం మొరంపల్లి బంజర గ్రామంలో మహిళలు సమీకృత వ్యవసాయం ద్వారా అధిక లాభాలు సాధిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి పీజేటీఎస్ ఏయూ, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీలు జానయ్య, రాజిరెడ్డి, టీజీ ఆయిల్ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వ్యవసాయశాఖ ప్రధాన కార్య దర్శి సురేంద్రమోహన్, వ్యవసాయశాఖ సంచాల కులు గోపి, ఉద్యానశాఖ సంచాలకులు, టీజీ ఆయి ల్ఫెడ్ ఎండీ ఎండీ యాస్మిన్బాషా హాజరు అయ్యారు. సమావేశంలో టీజీ ఆయిల్డ్ బోర్డు సభ్యుడు ఆలపాటి రామచంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక తెలంగాణ సాహిత్యం సమాలోచన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,జనవరి 9, (తెలంగాణ పత్రికప్రతినిధి)

ఆధునిక తెలంగాణ సాహిత్యంపై సమాలోచన కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా దోమకొండ కోటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెలుగులోకి వచ్చిన సాహిత్యం ప్రజల జీవన విధానాన్ని, వారి ఆలోచనలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఆధునిక తెలంగాణ సాహిత్యం సమాజంలో మార్పుకు దోహదపడుతూ, నూతన తరానికి స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. సాహిత్య సృష్టికర్తలు సామాజిక బాధ్యతతో రచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, రచయితలు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాహిత్య ప్రాధాన్యతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను సాహితీ వేత్తలు శాలువాతో సన్మానించి జ్ఞాపికను



# శిశు గృహ, సఖి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య

**సంగారెడ్డిజనవరి 09 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి....**

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీచంద్ర సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య శుక్రవారం స్థానిక శిశు గృహం, సఖి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లలకు వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. శిశు గృహంలో ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారి బాగోగులు, భద్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని , క్రమశిక్షణ పాటించాలని సూచించారు. విద్యార్థులు మంచి



చదువులు చదివి, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనిఆకాంక్షించారు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అదేవిధంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయసంబంధిత అంశాల్లో ఉచిత




న్యాయ సహాయం అందించ బడుతుందని తెలిపారు. ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే సంగారెడ్డిలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# డబ్బుకు ఆశపడి వైద్యం చేయడంతో వికటించి మృతి

**-ప్రాణం తీసిన ఆర్ఎంపీ డాక్టర్**

**తెలంగాణ పత్రిక/కొల్చారం**

ఒక ఆర్ఎంపి వైద్యుడు డబ్బులకు ఆశపడి స్థాయికి మించిన వైద్యం చేయడంతో వైద్యం వికటించి యువకుడు ఐదు రోజుల క్రితం మృతి చెందగా గురువారం సర్పంచ్ భర్త ఆధ్వర్యంలో పంచాయితీ నిర్వహించి సదరు వైద్యుడికి రూ. 2.5 లక్షల రూపాయలు జరిమానా విధించిన సంఘటన కొల్చారం మండలం రంగంపేటలో జరిగింది. గ్రామస్తులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడిగా పనిచేస్తున్న కుకుట్లపల్లి రాజు స్థాయికి మించి వైద్యం చేయడం వల్ల గతంలో ఇద్దరు ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఆ సంఘటనలలో సదరు వ్యక్తుల కుటుంబాలకు జరిమానాలు చెల్లించి కేసులు కాకుండా ఆర్.ఎం.పి వైద్యుడు పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇటీవల రంగంపేట



గ్రామానికి చెందిన కటికే మదర్ (40) ఆర్.ఎం.పి వైద్యుడు రాజు వైద్యం వికటించడంతో ఆసుపత్రిపాలై మృతి చెందాడు. ఐదు రోజుల నుండి సదరు వైద్యుడు పరారీలో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. గురువారం రంగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో రంగంపేట సర్పంచ్ భర్త ఆధ్వర్యంలో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు గ్రామ పెద్దలు కలిసి పంచాయతీ నిర్వహించారు. ఈ పంచాయతీకి బాధ్యత కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలోని ఆర్ఎంపి వైద్యులు సదరు చికిత్స చేసిన వైద్యుడు



వచ్చారు. సదరు ఆర్.ఎం.పి వైద్యులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు ఆర్ఎంపి వైద్యుడు స్థాయికి మించి వైద్య చికిత్సలు అందించడంతో రోగి మృతి చెందాడని రూ రెండున్నర లక్షల రూపాయలు జరిమానా మృతుని కుటుంబానికి చెల్లించాలని పంచాయతీలో తీర్మానించారు. దీంతో కొందరు ప్రాణం ఖరీదు రెండున్నర లక్షల రెండు లక్షల రూపాయలు ఇస్తాం సదరు వైద్యుడు ప్రాణం తిరిగి ఇస్తాడా అంటూ ప్రశ్నించారు. చట్ట ప్రకారం వైద్యుడు పై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి శిక్షించాల్సి ఉండగా పంచాయతీ నిర్వహించి రెండున్నర లక్షల రూపాయలు జరిమానా విధించడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

# భావితరపు సైంటిస్టులను తయారుచేసిన ఉపాధ్యాయులు పూజనీయులు

**కామారెడ్డి ,జనవరి 9, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

గత రెండు రోజులుగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ నేడు మూడవ రోజుతో ముగిసింది రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 870 ప్రదర్శనలు 1700 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని 7 విభాగాలలో అద్భుతమైన ప్రదర్శనను చూపి జూనియర్, సీనియర్, నేషనల్ మరియు సౌత్ ఇండియా స్థాయిలకు ప్రతి విభాగం నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది స్థానిక శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను అభినందించడమే కాకుండా ఒక్కొక్కరికి ప్రాజెక్టు వారీగా వివరాలను అడిగి తెలుసుకుని అవి సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతాయో ఏ ఉద్దేశంతో తయారు చేశారు తెలుసుకొని వ్యక్తిగతంగా అభినందించడం జరిగింది అంతేకాక విద్యార్థులకు సమాజానికి అవసరమైన ఆవిష్కరణ చేయాలని సూచించి ఉత్తేజ పరచడం జరిగింది

చివరగా ముగింపు సమావేశం శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి అధ్యక్షతన



శ్రీ చిన్నమైల్ అంజా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా ప్రారంభించుకోవడం జరిగింది

సైన్స్ ఫెయిర్ సందర్భంగా ప్రదర్శించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన సభాధ్యక్షులు రమణా రెడ్డి ఉపాధ్యాయులు పాత్ర గురించి సమాజంలో ఉన్నతమైనదిగా ప్రతి విద్యార్థిని ఎన్నడూ మర్చిపోని విధంగా ఉంటుందని కొనియాడినారు

అదేవిధంగా విద్యార్థులను విద్య అర్జించడం లోనే కాక సర్వతో ముఖాభివృద్ధి సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఉపాధ్యాయులు ఆ విధంగా కృషి చేయాలని సూచించినారు

జిల్లా సైన్స్ అధికారి సిద్ధ రామ్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల గురించి సవివరంగా తెలియజేసి సహకరించిన 33 జిల్లాల అధికారులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేసినారు

గౌరవ డైరెక్టర్ నికోలాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అనేకమైన పథకాలను రూపొందించడంతోపాటు విద్యాభివృద్ధి కొరకు మరియు విద్యార్థుల సంక్షేమానికి కొత్త కొత్త కార్యక్రమాలు ఎన్నో చేబడుతున్నామని అవి విద్యార్థుల విద్యాభివృద్ధికే కాక సహ పాఠ్యాంశాలలో అభివృద్ధికి కూడా దోహదపడుతున్నాయని వివరించినారు

ముఖ్య అతిథి శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు దేశభక్తి కూడా అవసరమని మారుతున్న సమాజపు అవసరాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలను రూపొందించాలని ఆ విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపినారు

తదుపరి వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శనను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్ల ప్రధానమంత్రి కార్యక్రమం ముగిసింది.

# వృద్ధుల డే కేర్ సెంటర్ లో అన్ని వసతులు కల్పించాలి

**దినపత్రికలు, మ్యాగ్జీన్స్ పెట్టాలి**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్లలోని వృద్ధుల డే కేర్ సెంటర్ పనుల పరిశీలన**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 09, తెలంగాణ పత్రిక**

వృద్ధుల డే కేర్ సెంటర్ లో అన్ని వసతులు కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ లో వృద్ధుల డే కేర్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనుండగా, ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. వృద్ధుల డే కేర్



సెంటర్ ను త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వృద్ధులకు ఏర్పాటు చేసిన క్యారం బోర్డ్స్, చెస్ ఇతర ఆట వస్తువులు పరిశీలించారు. ఇక్కడ ఎందరు వృద్ధులు సేద తీరవచ్చని ఆరా తీశారు. వృద్ధుల డే కేర్ సెంటర్ లో దినపత్రికలు, వార పత్రికలు, మాస పత్రికలు, కథల పుస్తకాలు అందుబాటులో పెట్టాలని, టీ, స్నాక్స్ అందించేందుకు వంట పాత్రలు, కప్పులు సిద్ధంగా పెట్టాలని సూచించారు. ఫ్లోరింగ్ పై మంచి మ్యాట్ వేయించాలని, ఇతర సామగ్రి తీసుకోవాలని, ఫిజియో థెరపి, పాలియేటీవ్ సేవలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. పరిశీలనలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసిల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష అనుభవంతో విద్యార్థులకు మేలు

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ట్రాఫిక్ రూల్స్, వాహనాలు, డ్రైవింగ్ శిక్షణ తదితర అంశాలపై అవగాహన**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 09, తెలంగాణ పత్రిక**

ప్రత్యక్ష అనుభవం విద్యార్థులకు భవిష్యత్ జీవితానికి ఎంతో మేలు చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పీఎంశ్రీ కింద తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ ఇన్స్టిట్యూట్ అఫ్ డ్రైవింగ్ స్కిల్స్ (టైడ్స్) కు ఎక్స్ పోజర్ విజిట్ కార్యక్రమాన్ని శుక్రవారం సిరిసిల్ల గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రత్యక్ష అనుభవం విద్యార్థులకు జీవితాంతం గుర్తు ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా టైడ్స్ లో వివిధ రకాల వాహనాలు, రెండు, నాలుగు వరుసల రహదారులు, సిమ్యులేటర్ వాహనాలపై లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్, వాహనాల, విడిభాగాల పనితీరు, ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్న తీరును విద్యార్థులు నేరుగా చూసి ఎంతో అనుభూతి చెందారు. తమకు వచ్చిన సందేహాలను టైడ్స్




నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు.పరిశీలనలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, కో ఆర్డినేటర్లు శైలజ, పద్మజ, వెంకన్న, పాఠశాల హెచ్ఎం శారద, టైడ్స్ బాధ్యులు దుర్గై మురుగన్ తదితరులు ఉన్నారు.

## సాయి చిత్ర నగర్ సమస్యలను పరిష్కరించాలన్న సాయి చిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 9 తెలంగాణ పత్రిక**

రామంతాపూర్‌లోని సాయి చిత్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా ఎస్ఎన్‌డీపీ ( ఎస్ ఎన్ డి పి) నాలా విస్తరణ పనులు రోడ్ల అభివృద్ధి డ్రైనేజీ సమస్యలు వీధి దీపాల ఏర్పాటు పరిశుభ్రత వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సాయి చిత్ర నగర్‌లోని ఎస్ఎన్‌డీపీ నాలాను 40 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు అలాగే గతంలో 25 రోజులకు పైగా కొనసాగుతున్న సమస్యల వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో నీరు నిలిచిపోతుండటంతో పాటు దోమల బెడద పెరుగుతోందని తెలిపారు పాడైపోయిన రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలని పనిచేయని వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు అదేవిధంగా చెత్త సక్రమంగా తొలగించకపోవడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు ఈ సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి అభివృద్ధి పనులు చేపట్టి కాలనీవాసులకు న్యాయం చేయాలని సాయి చిత్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## కూలిన వాగు బ్రిడ్జిపై తాత్కాలిక మరమ్మతులు...

**-గుండ్రెడ్డిపల్లి సర్పంచ్ చొరవ**



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 09 (తెలంగాణ పత్రిక):**

మెదక్ జిల్లా తూప్రాన్ మండల్ గుండ్రెడ్డిపల్లి గౌడీ గూడెం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ఆబోతుపల్లి శివారులో భారీ వర్షాలకు కూలిన హల్దీ వాగు బ్రిడ్జిపై గుండ్రెడ్డిపల్లి గ్రామ సర్పంచి దోమలపల్లి యాదమ్మ క్రిష్ణ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 30 లక్షల నిధులతో ధ్వంసం అయిన బ్రిడ్జి పైన తాత్కాలికంగా ప్రజల రాకపోకల కోసం మట్టిరోడ్డు వేస్తున్నారు. బ్రిడ్జి కూలడంతో పది గ్రామాల ప్రజలకు రవాణా సదుపాయాలు దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ముఖ్యంగా వాగు దాటి పొలాలకు వెళ్లే రైతులు,కూరగాయలు అమ్ముకునే వారు,ఇతర అవసరాలకు తూప్రాన్ కు వెళ్లడానికి రెండు సంవత్సరాల క్రితం నుండి పడుతున్న ఇబ్బందులు దూరం చేయడానికి తాము బ్రిడ్జిపై మట్టిని పోసి రాకపోకలు కొనసాగించడానికి వాడుతున్నట్లు గుండ్రెడ్డిపల్లి గ్రామ సర్పంచి యాదమ్మ క్రిష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తెలిపారు.త్వరలోనే ఈ స్థలంలో కొత్త బ్రిడ్జిని నిర్మించేందుకు నిధుల మంజూరుకు ప్రయత్నిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిరాంరెడ్డి , రామచంద్ర రెడ్డి ,గణేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి నర్సింగరావు,ఆబోతు నాగరాజ్ యాదవ్ ,వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓడియన్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**జనవరి 09 (తెలంగాణ పత్రిక):** ఓడియన్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఓడియన్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డిగారు, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గార్లతో కలిసి పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐటి,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారు, మాజీ పార్లమెంటు సభ్యులు మధు యాష్కీ గౌడ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల టెట్ పరీక్షను రద్దు చేయాలి!

-పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలి!!

-నేడు దేశవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో ప్రదర్శన




జాక్టో నాయకుల డిమాండ్ సిరిసిల్ల టౌన్ జనవరి 9 (తెలంగాణ పత్రిక)

కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నభోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసన ప్రదర్శన కు హాజరైన జాక్టో నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల , విద్యారంగ సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేడు దేశవ్యాప్తంగా టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్నారు. సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి ఉద్యోగుల భద్రతకోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, అశాస్త్రీయమైన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల విలీనం, మూసివేతను ఆపివేసి అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.
ఈ నిరసన ప్రదర్శన లో దాసరి రవీందర్ పాతూరి మహేందర్ రెడ్డి పాకాల శంకర్ గౌడ్ కోల సరిత కుమ్మరి మల్లేశం హజ్ నాయక్ తోకల సంధ్యారాణి ఆకుల శ్రీహరి తడిగొప్పుల సాంబయ్య జింగిటి సమ్మయ్య మిట్టపల్లి లక్ష్మీనారాయణ వేల్పుల మంజులత, తొర్రికొండ సువర్ణ ప్రసన్న శ్రీలత గౌస్ తదితరులు పాల్గొన్నారు.ు

# ముందస్తు సంక్రాంతి వేడుకలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 09, తెలంగాణ పత్రిక



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సిరిసిల్లలో ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నందిని, రజిత, లావణ్య, ప్రవళిక, చందన &కరుణ పాల్గొన్నారు.

---------------------------------------------



తెలంగాణ పత్రిక : తేదీ 09 జనవరి 2026 రోజున గ్రామం దేశాయిపల్లి, మండలం తంగళ్ళపల్లి, జిల్లా రాజన్న సిరిసిల్ల లో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంకణాల రజిత రమేష్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు, పాల డైరీ చైర్మన్ లక్ష్మారెడ్డి ,మండల పశు వైద్యాధికారులు డాక్టర్ మౌనిక గారు, గోపాల మిత్ర సూపర్వైజర్ రాములు, గోపాలమిత్రులు సాగర్ సంతోష్ సతీష్ పశువైద్య సిబ్బంది , పాడి రైతులు సుమారు 50 నుంచి 60 మంది పాల్గొన్నారు, ఇందులో సుమారు 40 గేదెలు, 20 ఆవులకు చూడి పరీక్షలు చేసి వాటికి అవసరమైన చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది

---------------------------------------------

# శ్రీ వేదాంత భజన మందిరము లో ధనుర్మాస వేడుకలు

జనవరి 09, తెలంగాణ పత్రిక



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత బజన మందిరంలో ధనుర్మాస వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున మహిళలు ఈ ధనుర్మాస వేడుకలో పాల్గొని పాశురాలు పట్టిస్తున్నారు. మందిర ప్రధానార్చకులు ధరూరి సింగరాచార్యులు దరూరి రాఘవాచార్యులు ధనుర్మాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శు క్రవారం ధనుర్మాసంలో భాగంగా స్వామి వారికి వెన్న నివేదన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మందిరానికి వచ్చిన భక్తులందరికీ ఉచితంగా వెన్నను అందజేశారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్ కోశాధికారి భక్తులు గోదాదేవి, ప్రేమలత, హైమావతి, స్వాతి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాలో రాజీ పడేది లేదు





పట్టణంలో జరుగుతున్న పనులను పరిశీలించిన ఉత్తమ్

కృష్ణ జలాలో 71 % తెలంగాణ కు దక్కేలా పోరాడుతున్నాము

నియోజకవర్గంలో లిఫ్ట్ లు త్వరితగరికిన పూర్తి చేయాలి.

మోతే లిఫ్ట్ భూసేకరణ కొరకు రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలి.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ: జనవరి 09(తెలంగాణ పత్రిక)

తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాలో రాజీ పడేది లేదని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణం లో శుక్రవారం రూ.08 కోట్లతో నిర్మిస్తున్న ఆర్ & బి గెస్ట్ హౌస్ & డివిజన్ కార్యాలయం,రూ 04 కోట్లతో నిర్మిస్తున్న కోర్టు బిల్డింగ్ ,రూ 5.10 కోట్లతో నిర్మిస్తున్న ఇరిగేషన్ డివిజన్ కార్యాలయం పనుల పురోగతిని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి పరిశీలించి పనులు నాణ్యత తో నిర్మిస్తూ, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంత్రి మాట్లాడుతూ కృష్ణ నది నీటి పంపకాల్లో గత ప్రభుత్వం తెలంగాణ కు 34 % (299 టిఎంసిలు ), ఆంధ్రకు 66 % (512 టిఎంసిలు) అంగీకారం చేసుకోవటం వల్ల ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలు నష్టపోయాయని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి కృష్ణ జలాలో 71 % తెలంగాణ కు దక్కేలా పోరాడుతున్నామని,
గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో నీటి పారుదల రంగానికి 1.83 లక్షల కోట్ల కేటాయించినప్పటికి కృష్ణ నది పై తలపెట్టిన పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, భీమా, నెట్టెం పాడు,కొడంగల్ నారాయణపేట, డిండి, ఎస్ఎల్బిసి ప్రాజెక్ట్ లు పూర్తి చేయలేదని మేము అధికారం లోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్ట్ లు వేగవంతం గా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వచ్చే మూడు సంవత్సరాల్లో కృష్ణా నదిపై నిర్మాణం లో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాహకం వల్ల నష్టపోయిన కృష్ణ, గోదావరి జలాల్లో తెలంగాణ కు దక్కాలసిన వాటా లో ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోబోమని వాటా కోసం సుప్రీం కోర్ట్, కేంద్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం, నది ట్రెబ్యూ నల్స్ ముందు బలమైన వాదనలు వినిపించి సాధిస్తామని తెలిపారు. కోదాడ నియోజకవర్గం లో నిర్మిస్తున్న రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్, శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు వేగవంతంగా పూర్తి చేయాలని పాలేరు వాగుపై చెక్ డాం, పాలవరం లిఫ్ట్ ఇరిగేషన్ కు, నడిగూడెంలోని చౌదరి చెరువు వద్ద బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపాలని, చిలుకూరు వద్ద ముత్యాల బ్రాంచ్ కెనాల్ పై డబుల్ బ్రిడ్జ, పాలే అన్నారంలో బ్రిడ్జ పనులు త్వరగా ప్రారంభించి ఎండాకాలం చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మోతే లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ కొరకు రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలని ఆర్డిఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఇరిగేషన్ సిఈ రమేష్ బాబు, ఎస్ఈ లు నాగభూషణం, శివతేజ, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, ఆర్డీవోలు సూర్యనారాయణ,వేణుమాధవ్, తహసిల్దార్ వాజిద్ అలీ తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మిక కుటుంబానికి మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 25, కేజీల బియ్యం అందజేత

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 09, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల మల్లయ్య గ్రామపంచాయతీ కార్మికుడు గత ఐదు రోజుల క్రితం అనారోగ్యం వల్ల చనిపోవడం జరిగింది. ఈ గ్రామ పంచాయతీ కార్మికుడు గత 20 సంవత్సరాల నుంచి గ్రామానికి ఎన్నో రకాలుగా సేవలు అందించిన కార్మికుడు చనిపోవడం ఆ కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చింది. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల విషయంలో వారి భద్రత విషయంలో, వారి హక్కుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్న సందర్భంలో గ్రామపంచాయతీ కార్మికులకు చనిపోయినంక ఎలాంటి ఇన్సూరెన్స్ సౌకర్యం గాని, ప్రభుత్వపరంగా ఎంతో కొంత ఆదుకోవడంలో గాని బాధ్యత రహితంగా వ్యవహరిస్తుంది. ఎదురు గట్ల మల్లయ్య గ్రామపంచాయతీ కుటుంబాన్ని చొప్పదండి ఎమ్మెల్యే గౌరవనీయులు మేడిపల్లి సత్యం గారు,ఆదుకోవాలని మండల సిపిఎం పార్టీ పక్షాన పత్రికాముఖంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా నాయకులు రామంచ అశోక్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులపై లాఠీచార్జి నిరంకుశ పాలనకు నిదర్శనం

-కాంగ్రెస్ ప్రభుత్వంపై కంచర్ల రవి గౌడ్ అగ్రహం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 09, తెలంగాణ పత్రిక



నిరుద్యోగులు శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడితే, వారిపై పోలీసులు లాఠీచార్జి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. ఈ అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిరుద్యోగ యువతను మోసం చేస్తూనే ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వంను ప్రశ్నలు అడిగితే పోలీసు లాఠీలతో సమాధానం చెప్పడం దుర్మార్గమని అన్నారు. ఎన్నికల ముందు “ప్రతి ఇంటికి ఉద్యోగం” అంటూ యువతను ఆశపెట్టిన కాంగ్రెస్, అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే తన వారికి జాబులు, పదవులు పంచిందని ఆరోపించారు. నిరుద్యోగ యువత రక్తంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. నిరుద్యోగులకు తక్షణమే న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల పక్షాన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. “ఈ కార్యక్రమం లో నాయకులు అరెల్లి వినయ్ కుమార్, అనీష్, ఆదిత్య, విష్ణు, గణేష్, భాను, మహేష్, సాయితేజ, వివేక్, వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం.. శారీరక దారుడ్యం

౼ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్౼

౼సర్దాపూర్ 17వ బెటాలియన్ లో వార్షిక స్పోర్ట్స్ మీట్ పోటీలు౼

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 09, తెలంగాణ పత్రిక



క్రీడలు స్నేహభావం.. శారీరక దారుడ్యానికి దోహద పడుతాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియన్ లో వార్షిక స్పోర్ట్స్ మీట్ పోటీలు మూడురోజులుగా కొనసాగుతున్నాయి. 100, 200, 400, 800, 5 కిలోమీటర్ల పరుగు పందెం, క్రికెట్, వాలీబాల్, షెటిల్, క్యారం, చెస్ పోటీలు నిర్వహించారు. శు క్రవారం ముగింపు పోటీలు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ముందుగా పోలీస్ ల నుంచి వందనం స్వీకరించారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్ పోటీలను ఇంచార్జి కలెక్టర్, బెటాలియన్ కమాండెంట్ సురేష్ తో కలిసి ప్రారంభించారు. 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి తిరుపతి, రెండో బహుమతి శ్రీహరి, మూడో బహుమతి సురేష్ నిలిచారు. టగ్ ఆఫ్ వార్ పోటీల్లో కంపెనీ ఏ జట్టు, ఎస్డీఆర్ఎఫ్ జట్లు రెండు రౌండ్లలో హోరాహోరీగా తలపడ్డాయి. రెండు రౌండ్లలో ఎస్డీఆర్ఎఫ్ జట్టు మంచి టీం వర్క్, సరైన పట్టుతో విజయం సాధించింది. విజేతలకు ఇంచార్జి కలెక్టర్, బెటాలియన్ కమాండెంట్ బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. వార్షిక క్రీడలు రోజువారి ఒత్తిడిని దూరం చేస్తాయని, ఉద్యోగుల అందరి మధ్య స్నేహభావం, జట్టుగా ఎలా గెలుపు సాధించాలి అనే విషయాలకు దోహదం చేస్తాయని తెలిపారు. ఆటలతో శారీరక దారుడ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఫిట్ నెస్ ఎంత కీలకమో ఆటలు ఆడడం ద్వారా తెలుస్తుందని, రోజు యోగా, వ్యాయామం, నడక ఏదైనా తప్పనిసరిగా చేయాలని సూచించారు. తానూ 2019లో ఐపీఎస్ గా ఎంపిక అయి శిక్షణ తీసుకున్నానని, ఇక్కడ ఉన్న అందరినీ చూస్తే తానూ నేర్చుకున్న అంశాలు అన్ని గుర్తుకువస్తున్నాయని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఫిట్ నెస్, క్రమశిక్షణ తదితర అంశాలు నిత్య జీవితంలో ఉత్తమ ప్రతిభ చూపేందుకు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగం, డ్రెస్ కోడ్ అనేది క్రమశిక్షణ, సేవ భావం, ప్రజల భద్రతకు తాము ఉన్నామనే భావన కలిగిస్తుందని తెలిపారు. బెటాలియన్, ఎస్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో వరదలు వచ్చినప్పుడు బాధితుల రక్షణ, సురక్షిత ప్రాంతాలకు తరలింపు, ఎన్నికల బందోబస్తు, జాతరల వద్ద ఎంతో విలువైన సేవలు అందిస్తున్నారని ఇన్ ఛార్జ్ కలెక్టర్ కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్, సురేష్, ఆర్ఐలు కుమారస్వామి, శ్రీనివాస్, శ్యాం రావు, రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.